# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

7th ANNIVERSARY CELEBRATIONS



DOWNLOAD APP విశ్వంవాయిస్

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

DOWNLOAD


www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 303 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శనివారం 22 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-


# మొదలైన ఏపీ అసెంబ్లీ సమావేశాలు




- శపథం నెరవేర్చుకున్న చంద్రబాబు
- సీఎంగానే అసెంబ్లీకి రిటర్న్..!
- పవన్ టీంలో పవర్ ఫుల్ ఐఏఎస్
- పవన్ పదేళ్ల కల నెరవేరింది.. ప్రజా ప్రస్థానం మొదలైంది
- భువనేశ్వరి ఎమోషనల్ పోస్ట్
- పవన్ ప్రమాణాన్ని గ్యాలరీ నుంచి వీక్షించిన నాగబాబు
- అసెంబ్లీకి జగన్


**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ నేడు సమావేశం కానుంది. మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించిన 175 మంది శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ప్రొటెం స్పీకర్ వారితో ప్రమాణం చేయిస్తారు. ప్రొటెం స్పీకర్‌గా రాజమండ్రి రూరల్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎన్నికయ్యారు. రాజ్యసభకు మెగాస్టార్..కూతురు సుస్మిత రియాక్షన్ ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల మిగతా 2లో..

## భువనేశ్వరి ఎమోషనల్ పోస్ట్



గౌరవ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటూ వీడియోను భువనేశ్వరి ట్విట్టర్లో పోస్ట్ చేశారు. నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.. ప్రజలకు ప్రణామం అంటూ ఆ పోస్టులో భువనేశ్వరి ఎమోషనల్ అయ్యారు. దీనికి సంబంధించి నాడు కౌరవ మిగతా 2లో..

## పదేళ్ల కల నెరవేరింది



ప్రజా ప్రస్థానం మొదలైంది: డిప్యూటీ హోదాలో శాసనసభలో ప్రమాణస్వీకారం చేస్తున్నటువంటి నా తమ్ముడు పవన్ కళ్యాణ్ ని చూసి నా మనసు ఆనందంతో ఉప్పొంగి పోయింది. అలాగే మిగతా 2లో..

## అసెంబ్లీకి జగన్



ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత కొత్త శాసనసభ కొలువు దీరింది. ఇవాళ ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హాజరయ్యారు. వైసీపీ మిగతా 2లో..

### జగన్ హయాం నిర్ణయాలపై నివేదిక కోరిన

# డిప్యూటీ సీఎం పవన్..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ క్షణం తీరిక లేకుండా విధుల్లో మునిగి పోతున్నారు. గత రెండు రోజులుగా వరుసగా రోజుకు పదేసి గంటల పాటు తనకు అప్పగించిన శాఖలపై సమీక్షలు నిర్వహించిన పవన్ కళ్యాణ్ ఇవాళ కూడా పలు అంశాలపై అధికారులతో భేటీ అయ్యారు. అంతే కాదు ఇందులో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చోటు చేసుకున్న అక్రమాలపై ఫైర్ అయ్యారు. కోర్టు కేసులో జూనియర్ మిగతా 2లో..

# అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో అధికార కూటమి స్పీకర్ గా నిలబెట్టిన టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ గా అయ్యన్నపాత్రుడు తరఫున ఇవాళ కూటమి నేతలు అసెంబ్లీ కార్యదర్శికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. రుషికొండ ప్యాలెస్ ను ఇలా వాడుకోండి-బాబుకు సీబీఐ మాజీ డైరెక్టర్ సలహా..! గడువు ముగిసేలోగా ఇతర నామినేషన్లేవీ రాకపోవడంతో అయ్యన్నపాత్రుడు స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారులు ప్రకటించారు. ఇవాళ ఉదయం అయ్యన్నపాత్రుడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు నేపథ్యాన్ని ఓసారి మిగతా 2లో..

# నాడు తిట్లు.. నేడు పొగడ్తలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** టీడీపీ విషయంలో తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అనుసరిస్తున్న వైఖరి విస్మయానికి గురి చేస్తోంది. తాము అధికారంలో ఉన్నప్పుడు.. టీడీపీని బూచిగా చూపించారు ఆ పార్టీ కీలక నాయకులు. కానీ.. ఇప్పుడు అదే నోటితో టీడీపీపైనా, ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబుపైనా.. పొగడ్తలు కురిపిస్తున్నారు. పోనీ.. ఇలా చేస్తున్నవారేమైనా చిన్న నాయకులు అనుకుంటే పొరపాటే.. బీఆర్ఎస్ అగ్రనాయకులు. కేటీఆర్, హరీష్ రావులే.. టీడీపీపై పొగడ్తల జల్లు కురిపిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బొగ్గుగనుల వేలం ప్రారంభించారు. దీనికి సంబంధించి రాజకీయం మిగతా 2లో..

# సోనియా, రాహుల్‌తో షర్మిల భేటీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాజకీయం మారుతోంది. కొత్త అసెంబ్లీ కొలువు తీరింది. రాజకీయంగా కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీలో వైసీపీ కేవలం ఏడు స్థానాలకే పరిమితం అయింది. కాంగ్రెస్ పీసీసీ చీఫ్ షర్మిల ఈ ఎన్నికల్లో జగన్ ఓటమే లక్ష్యంగా పని చేసారు. వరుసగా మూడో ఎన్నికలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇక..షర్మిల ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో భేటీ అయ్యారు. పార్టీ పరంగా కీలక నిర్ణయం ప్రకటించారు. ఏపీ ఎన్నికల్లో షర్మిల పోటీ చేసి ఓడిపోయారు. కడప ఎంపీగా పోటీ చేసిన షర్మిలతో సహా పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులు ఎవరూ విజయం సాధించలేదు. తన ఓటమికి కారణం ప్రచారానికి మిగతా 2లో..

# కొడాలి నానికి బిగ్ షాక్!



**గుడివాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** గుడివాడ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కొడాలి నానికి బిగ్ షాక్ తగిలింది. ఆయనపై మాజీ వలంటీర్లు ఫిర్యాదు చేశారు. తమను బెదిరించి బలవంతంగా రాజీనామాలు చేయించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కొడాలి నానిపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించుకోవద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలు వలంటీర్ల సేవలను వాడుకోవడానికి.. వారితో రాజీనామాలు చేయించారు. తాము తిరిగి అధికారంలోకి మిగతా 2లో..

# బీజేపీ వైపు.. వైసీపీ ఎంపీల చూపు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కొత్త రాజకీయం మొదలైంది. నూతన అసెంబ్లీ కొలువు తీరింది. వైసీపీ 11 సీట్లకే పరిమితం కావటంతో ప్రతిపక్ష హోదా కోల్పోయింది. రాజ్యసభలో 11 మంది సభ్యుల బలం ఉన్న వైసీపీ లోక్ సభలో కేవలం నాలుగు స్థానాలే దక్కించుకుంది. ఈ సమయంలో వైసీపీ ఎంపీలు బీజేపీలో చేరుతారనే ప్రచారం ఊపందుకుంది. ఇదే అంశం పైన ఏపీ బీజేపీ ముఖ్య నేత కీలక వ్యాఖ్యలు చేసారు. మిథున్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ఎంపీలు బీజేపీలో చేరుతారని చెప్పుకొచ్చారు. తొలి ఇన్‌స్టాగ్రామ్ పోస్టుతోనే.. మాటిచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ నుంచి వైసీపీ నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకుంది. 2019 ఎన్నికల్లో టీడీపీ మూడు గెలవగా, వైసీపీ 22 పార్లమెంట్ స్థానాలు మిగతా 2లో..

# కేసీఆర్‌కు పోచారం భారీ షాక్ !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడగా.. ఇప్పుడు మరో సీనియర్ నేత కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్?రెడ్డి ఇంటికి సీఎం రేవంత్?రెడ్డి వెళ్లారు. ఈ క్రమంలో పోచారాన్ని కాంగ్రెస్ పార్టీలోకి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ ఆహ్వానం పట్ల పోచారం శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో సీనియర్‌నేతగా ఉన్న శ్రీనివాస్?రెడ్డి, కుమారుడు భాస్కర్‌రెడ్డితో కలిసి మిగతా 2లో..

# పీకల్లోతు కష్టాల్లో కవిత.. మరో షాక్ !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుపోయిన కవిత బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కవితకు ముందు ముందు కష్టాలు తప్పేలా కనిపించడం లేదు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసుకు సంబంధించి సిబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగియనుంది. దీంతో కవితను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు తీహార్ జైలు అధికారులు హాజరు పరిచారు. అయితే సిబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ కస్టడీని మరోమారు రౌస్ అవెన్యూకోర్టు పొడిగించింది. జులై 5వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఈడీ కేసులో కవితకు జ్యుడీషియల్ కస్టడీని మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## సమావేశాలు

బుచ్చయ్య గురువారం సాయంత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఆయన ప్రమాణం చేయించారు. పార్టీలకు అతీతంగా అసెంబ్లీలో అందరికంటే సీనియర్ అయిన శాసన సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేయడం ఆనవాయితీ. యూజీసీ నెట్ పరీక్ష రద్దు: ఎన్టీఏ సంచలన ప్రకటన వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ లేనట్టేనా..రేసులో మరో నేత..? శాసన సభలో తెలుగుదేశం పార్టీకి 134 మంది సభ్యుల బలం ఉంది. జనసేన-21, భారతీయ జనతా పార్టీ-8 సభ్యులు ఉన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితమైంది. వారందరూ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణం చేస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన నంబర్ల ప్రకారం.. ఈ ప్రమాణ స్వీకారం ఉంటుంది. తొలుత శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంతో మొదలవుతుంది. చిత్తూరు జిల్లా కుప్పంతో ముగుస్తుంది. తొలుత ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్.. ఈ సభలో ప్రత్యేక ఆకర్షణ కానున్నారు. వారిద్దరూ కూడా తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. కాకినాడ జిల్లాలోని పిఠాపురం, గుంటూరు జిల్లా మంగళగిరి నుంచి వారు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. గతంలో నారా లోకేష్ శాసనమండలికి నామినేట్ అయ్యారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నానికి చెందిన మరో తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పీకర్‌గా నామినేట్ అయ్యారు. ఆయన ఎన్నిక లాంఛనప్రాయమే కానుంది. గత సభలో కూడా ఉత్తరాంధ్ర ప్రాంతానికే దక్కింది ఈ స్పీకర్ పదవి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన తమ్మినేని సీతారాం స్పీకర్‌గా పని చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవి కూటమి భాగస్వామ్య పక్షాలకు దక్కే అవకాశం ఉంది. జనసేన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి లేదా కాకినాడ రూరల్ శాసన సభ్యుడు పంతం నానాజీ, అవనిగడ్డ మండలి బుద్ధప్రసాద్ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. బీజేపీకి దక్కుతుందనే ప్రచారం సైతం జరుగుతోంది.

శపథం నెరవేర్చుకున్న చంద్రబాబు-సీఎంగానే అసెంబ్లీకి రిటర్న్..!

ఏపీలో 2019 ఎన్నికల్లో 23 సీట్లకే పరిమితమైన టీడీపీకి అసెంబ్లీలో అప్పట్లో దినదిన గండంగా ఉండేది. 151 సీట్లలో బలంగా ఉన్న అప్పటి అధికార పక్షం వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం జగన్ కూడా విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు టార్గెట్ గా రెచ్చిపోయేవారు. రాజకీయాల్లో అత్యంత సీనియర్ అయిన చంద్రబాబును ఏమాత్రం లెక్కచేయకుండా వ్యక్తిగత విమర్శలు చేసేవారు. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కి అప్పట్లో అధికార పక్షం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ చంద్రబాబు అసెంబ్లీని బహిష్కరించారు. కౌరవ సభలో తాను ఉండలేనని గౌరవ సభలో సీఎంగా తిరిగి వస్తానని ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు. సీన్ కట్ చేస్తే.. అన్నట్లుగానే తిరిగి ఇప్పుడు సీఎంగానే చంద్రబాబు అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. తన రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల్లో మట్టి కరిపించడమే కాకుండా కనీసం విపక్ష హోదా కూడా లేకుండా చేసేసిన చంద్రబాబు ఇవాళ విజయగర్వంతో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. గతంలో తాను చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి దాదాపు రెండున్నరేళ్ల పాటు అసెంబ్లీకి రాకుండా ఉండిపోయిన చంద్రబాబు.. ఇవాళ సీఎంగా తిరిగి అడుగుపెట్టడంతో టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు, శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అప్పట్లో అసెంబ్లీలో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల హేళనలను భరించి, భరించి చివరికి బహిష్కరణ చేసి వెళ్లిపోయిన చంద్రబాబు తిరిగి శాసనసభకు సీఎంగా అడుగుపెడతారా అన్న సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి. ఎందుకంటే అప్పటికి పవన్ కళ్యాణ్ తో కానీ, బీజేపీతో కానీ పొత్తు లేదు. అలాగే జనసేన-బీజేపీ పొత్తు కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో చంద్రబాబు తోటి విపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే కాకుండా చాలా విషయాల్లో వెనక్కి తగ్గారు. ఈ మంత్రం ఫలించి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఇప్పుడు అన్నట్లుగానే శపథం నెరవేర్చుకుంటూ అసెంబ్లీలో అడుగుపెట్టారు.

## భువనేశ్వరి ఎమోషనల్ పోస్ట్

సభలో చంద్రబాబు ఉండలేనని, మళ్లీ సీఎం అయితేనే తిరిగి సభలో అడుగుపెడతానని శపథం చేసిన వీడియోను, ఈరోజు చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వీడియోను పోస్ట్ చేశారు. తెలుగు ఆత్మగౌరవం గెలిచిందన్నారు. భువనేశ్వరి నాడు జరిగిన ఘటనను మరొకసారి గుర్తు చేశారు. ఈ వీడియో చూసిన వాళ్ళంతా నాడు చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి జరిగిన అవమానాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ఆడవాళ్ళను అవమానిస్తే ఇలాగే ఉంటుందని కొందరు వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రస్తుతం నారా భువనేశ్వరి చేసిన పోస్ట్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## పదేళ్ల కల నెరవేరింది

“పవన్ కళ్యాణ్ గారు అసెంబ్లీ కి వెళ్లాలి ‘పవన్ కళ్యాణ్ అను నేను’ అని ప్రమాణస్వీకారం చేయాలనేది పదేళ్ల నా కల.. అసెంబ్లీ కి రావడం గ్యాలరీలో కూర్చోవడం నాకిదే మొదటిసారి మా కుటుంబం అంతా కూటమిలో కళ్యాణ్ బాబు ఘన విజయం సాధించినందుకు చాల చాల సంతోషంగా గర్వాంగా ఉన్నారు.. ఇంతటి అఖండ గెలుపునిచ్చిన ప్రతి ఒక్క ఓటర్ నమ్మకాన్ని అనుక్షణం నిలబెట్టుకుంటూ తనకి కేటాయించిన అన్ని మంత్రిత్వ శాఖలకి నిజాయితీతో,నిష్పక్షపాతంగా అన్ని విధాల అంతఃకరణ శుద్ధి తో న్యాయం చేస్తాడని నిర్భయంగా తెలియజేస్తున్నాను...” అని నాగబాబు పేర్కొన్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

కొల్లపు బేబీ ఉషారాణి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడానికి యోగా ఉపకరిస్తుందని, సర్వరోగ నివారిణి యోగా వల్ల శారీరక మానసిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని కొల్లపు బేబీ ఉషారాణి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజమండ్రిలోని దానవాయిపేట పార్కులో యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బేబీ ఉషారాణి నిర్వహిస్తున్న యోగ క్లాసులు ప్రతి ఒక్కరు కూడా సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవాటుగా చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నదే యోగ దినోత్సవ లక్ష్యమన్నారు.యోగ ఆసనాలు పట్ల ప్రతి ఒక్కరిలో ప్రేరణ తీసుకు రావాలన్నారు. యోగా ఏకా గ్రతను సాధించడానికి మానసిక ప్రశాం తతను చేరుకోవడానికి దోహద పడుతుందన్నారు. యోగా అనేది ఒత్తిడిని తగ్గించడంలో శారీరక బలాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషి స్తుందన్నారు. అందరూ యోగాను అభ్యసిస్తూ నిత్యజీవి తంలో జీవిత నాణ్యతను పెంపొందించుకోవాలన్నారు.

## అసెంబ్లీకి జగన్

తరపున ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలతో కలిసి జగన్ అసెంబ్లీకి వచ్చారు. అయితే ఈసారి విపక్ష హోదా లేకపోవడంతో జగన్ కు ఎలాంటి ప్రోటోకాల్ లభించలేదు. అయితే ఓ విషయంలో మాత్రం ప్రభుత్వం ఆయనకు గౌరవం కల్పించింది. ఉదయం అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలతో కలిసి బయలుదేరి వచ్చిన జగన్ శాసనసభ ప్రాంగణంలోకి కారుతో పాటు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఈసారి విపక్ష హోదా లేకపోవడంతో ఆయన కారుతో పాటు మిగతా వైసీపీ ఎమ్మెల్యేల కార్లను అసెంబ్లీ బయటే ఉంచి లోపలోకి నడుచుకుంటూ రావాల్సి ఉంది. అయితే విపక్ష హోదా లేకపోయినా మాజీ సీఎం కావడంతో ఆయనను కారుతో పాటు లోపలోకి అనుమతించేలా శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో జగన్ కారును అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించారు. వాస్తవానికి జగన్ కు విపక్ష నేత హోదా లేకపోవడంతో ఆయన కారును అసెంబ్లీ బయటే ఉంచి లోపలోకి రావాల్సి ఉన్నా సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆయన్ను కారుతో పాటు లోపలికి అనుమతించినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. జగన్ హోదా తగ్గించవద్దని సీఎం ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో అసెంబ్లీలోనూ జగన్ కు ఆ మేరకు ఇబ్బందుల్లేకుండా చూసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో విపక్ష హోదాకు అవసరమైన 18 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకోలేకపోవడంతో సాధారణ ఎమ్మెల్యేకు లభించే సౌకర్యాలే ఆయనకు కల్పించనున్నారు. ప్రోటోకాల్ తో పాటు ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు కల్పించరు. అసెంబ్లీ లాబీల్లో విపక్ష నేతకు ఉండే ప్రత్యేక ఛాంబర్ కూడా ఇవ్వడం లేదు. దీంతో జగన్ ఈసారి వైఎస్సార్సీపీ శాసనసభాపక్ష కార్యాలయంలోనే ఇతర ఎమ్మెల్యేలతో కలిసి కూర్చోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఈ విషయంలో ఏదైనా ప్రత్యేక వెసులుబాటు ఇస్తుందా లేదా అనేది చూడాల్సి ఉంది.

## డిప్యూటీ సీఎం పవన్..!

ఎన్టీఆర్‌కు భారీ ఊరట రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ఇవాళ పవన్ కళ్యాణ్ కీలక సమీక్ష చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారం చర్చకు వచ్చింది. 15వ ఆర్థిక సంఘం నిధుల్ని గత ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు మళ్లించిన వ్యవహారంపై పవన్ ఫైర్ అయ్యారు. ఇందులో పాలుపంచుకున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలు, పంచాయతీలకు ఇచ్చేందుకు కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల్ని దారి మళ్లించి సంక్షేమ పథకాలకు వాడుకున్న తీరుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఇలా సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎన్ని నిధులు మళ్లించారో తనకు వివరాలు కావాలని కోరారు. దీంతో అప్పట్లో ప్రభుత్వ పెద్దల మాట విని నిబంధనలకు విరుద్ధంగా ఇలా నిధులు మళ్లించిన అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. సీఎస్ నుంచి నివేదిక వచ్చాక పవన్ తీసుకోబోయే చర్యలపై ఉత్కంఠ నెలకొంది.

## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు

పరిశీలిస్తే.. ఎన్టీఆర్ 1983లో పార్టీ స్థాపించి తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన బీసీ నేత. 1983 నుంచి ఇప్పటివరకూ ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఆయన నర్సీపట్నం నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్లలో పలుమార్లు మంత్రిగా వ్యవహరించిన అనుభవం ఉంది. నర్సీపట్నం నుంచి మరోసారి గెలిచిన ఆయన్ను కేబినెట్లోకి తీసుకునే అవకాశం లేకపోవడంతో చంద్రబాబు స్పీకర్ గా అవకాశం కల్పించారు. ఇవే తనకు చివరి ఎన్నికలుగా ప్రకటించిన అయ్యన్నపాత్రుడు తనతో పాటు కుమారుడు చింతకాయల విజయ్ ని కూడా ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే చంద్రబాబు మాత్రం అయ్యన్నకు మాత్రమే ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. దీంతో అయిష్టంగానే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన అయ్యన్న మరోసారి చంద్రబాబు కేబినెట్లో మంత్రి పదవి ఆశించారు. అయితే ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో మంత్రి పదవి ఇవ్వలేకపోయిన చంద్రబాబు.. స్పీకర్ గా మాత్రం అవకాశం ఇచ్చారు. దీంతో అయ్యన్న సంతోషంగానే కనిపిస్తున్నారు. స్పీకర్ గా ఎన్నిక కావడం సంతోషం గా ఉందని అయ్యన్నపాత్రుడు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే గా, మంత్రిగా, ఎంపీ గా పని చేసానని, స్పీకర్ గా కుర్చీలో కూర్చున్న తర్వాత పార్టీ గుర్తు రాకూడదని అయ్యన్న పేర్కొన్నారు. గౌరవ విపక్ష సభ్యులకు కూడా అసెంబ్లీలో ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. వారికి కూడా అధికార పక్షంగా పాటు మాట్లాడేందుకు సమయం ఇస్తానని, నా పనితీరు మీరే చూస్తారన్నారు.

## నాడు తిట్లు.. నేడు పొగడ్తలు

ముసురుకుంది. సింగరేణి ని కూడా.. వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు. అయితే.. దీనిని బీఆర్ఎస్ నాయకులు తప్పుబడుతున్నారు. ఆ మాత్రం సింగరేణికి వేలం లేకుండా .. గనులు కేటాయించలేరా? అని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో ఏపీలో 16 సీట్లు దక్కించుకున్న టీడీపీని , సీఎం చంద్రబాబును చూసి.. రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని.. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అక్కడ విశాఖపట్నం స్టీల్ ప్లాంటును ప్రవేటీకరణ కాకుండా.. 16 మంది ఎంపీలును మాత్రమే ఉన్నా.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి.. ప్రవేటీకరణ కాకుండా ఆపారని.. తెలంగాణలో కాంగ్రెస్‌కు 8 మంది, బీజేపీకి 8 మంది ఎంపీలు ఉన్నా.. సింగరేణిని కాపాడలేక పోతున్నారని.. కేటీఆర్ అన్నారు. ఇక, ఇదే విధంగా హరీష్ రావు కూడా.. విమర్శలు గుప్పించారు. టీడీపీని చూసి నేర్చుకోవాలని ఇద్దరూ చెప్పారు. అయితే.. ఇప్పుడు ఇలా.. టీడీపీని పొగిడిన వారు.. గతంలో ఇదే టీడీపీని విమర్శించారు. టీడీపీ నుంచి వచ్చిన రేవంత్ రెడ్డికి తెలంగాణను పాలించే అర్హత లేదన్నారు. తెలంగాణలో ఏపీ పార్టీల మూలాలు ఉన్న నాయకులు అవసరమా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ప్రాంతీయ పార్టీలే శ్రీరామరక్ష అని చెప్పారు. కానీ.. ఇప్పుడు టంగ్ మార్చి.. అదే టీడీపీని కేంద్రంగా చేసుకుని పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. మరి వీరి వ్యాఖ్యలకు రేవంత్ ఏమంటారో చూడాలి. ప్రస్తుతం అయితే.. గతంలో కేటీఆర్, హరీష్‌రావులు చేసిన వ్యాఖ్యలకు.. ఇప్పుడు చేస్తున్న వ్యాఖ్యలకు తేడా ఉండడం గమనార్హం.

## సోనియా, రాహుల్‌తో షర్మిల భేటీ

సరైన సమయం లేకపోవటమే ప్రధాన అంశంగా షర్మిల చెప్పుకొచ్చారు. ఇక..జగన్ ఓటమి గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ,పవన్ ఏపీకి ప్రత్యేక హోదా సాధించాలని కోరారు. తాజాగా ఢిల్లీలో పార్టీ అగ్రనాయకత్వంతో షర్మిల సమావేశమయ్యారు. ఏపీలో ఎన్నికల ఫలితాల పై సమీక్షించారు. ఎన్నికల తరువాత షర్మిల పైన సొంత పార్టీ నేతలు ఆరోపణలు చేసారు. టికెట్ల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని విమర్శించారు. విజయవాడ కు చెందిన మహిళా నేత షర్మిల లక్ష్యంగా సంచలన ఆరోపణలు తెర మీదకు తెచ్చారు. ఏపీలో పరిస్థితుల పైన పార్టీ నాయకత్వంతో షర్మిల చర్చించారు. తాజాగా షర్మిల కీలక నిర్ణయం ప్రకటించారు. పార్టీలో కొనసాగుతున్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే పార్టీ కమిటీలను తిరిగి ఏర్పాటు చేస్తామని షర్మిల స్పష్టం చేసారు. షర్మిల నిర్ణయం ఇప్పుడు పార్టీలో సంచలనంగా మారింది.

## కొడాలి నానికి బిగ్ షాక్!

వచ్చాక తిరిగి తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. రాజీనామా చేయనివారిని బెదిరించారనే ఆరోపణలున్నాయి. ఎన్నికల్లో రెండు నెలలపాటు వైసీపీ నేతల వెంట తిరిగినందుకు వలంటీర్లకు రెండు నెలల జీతం రూ.10 వేలతోపాటు మరికొంత ప్రోత్సాహకాలు అందించారు. అయితే వైసీపీ ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టలేకపోయింది. దీంతో రాజీనామా చేసిన వలంటీర్లు లబోదిబోమంటున్నారు. తమను తిరిగి తీసుకోవాలని టీడీపీ నాయకులను కోరుతున్నారు. ఇప్పటికే పలువురు టీడీపీ ఎమ్మెల్యేలను, మంత్రులను కలిసి రాజీనామా చేసిన వలంటీర్లు గోడు వెల్లబోసుకున్నారు.ఈ నేపథ్యంలో రాజీనామాలు చేసిన వలంటీర్ల విషయంలో సీఎం చంద్రబాబు ఆదేశాలకనుగుణంగా నడుచుకుంటామని సచివాలయాలు, వలంటీర్ల శాఖను చూస్తున్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా గుడివాడలో మాజీ వలంటీర్లు మాజీ మంత్రి కొడాలి నానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమను వేధించి కొడాలి నాని తమతో బలవంతంగా రాజీనామా చేయించారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వలంటీర్ల ఫిర్యాదు మేరకు కొడాలి నానిపై గుడివాడ పోలీసులు కేసు నమోదు చేశారు. కొడాలి నానితో పాటు ఆయన సన్నిహితుడు దుక్కిపాటి శశిభూషణ్, గుడివాడ పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను మరో ఇద్దరు వైసీపీ నేతలపై 447,506,ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. రాజకీయ లబ్ది కోసం ఎన్నికలకు ముందు పలువురు వార్డు వలంటీర్లతో వైసీపీ నేతలు రాజీనామాలు చేయించగా ఇప్పుడిది వారి మెడకే చుట్టుకుంటోందని అంటున్నారు. వివిధ పథకాల లబ్ధిదారులను గుర్తించింది వలంటీర్లే. ఈ నేపథ్యంలో వలంటీర్లను ఉపయోగించుకుని ఆయా పథకాల లబ్ధిదారులను తమకు అనుకూలంగా ఓటేసేలా చేయాలని వైసీపీ నేతలు అనుకున్నారు.అయితే వైసీపీ అధికారంలోకి రాలేదు. దీంతో ఆ పార్టీ నేతలు బాగానే ఉన్నా.. తాము రాజీనామా చేసి నష్టపోయామని వలంటీర్లు అంటున్నారు. తమను వైసీపీ నేతలు బెదిరించడం వల్లే రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## “వరుపుల సత్యప్రభ” అనే నేను !

### శాసనసభలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే తొలి పలుకులు.. ప్రత్తిపాడు నుంచి రెండో మహిళా ఎమ్మెల్యే ప్రమాణం

### పతి వరుపుల రాజా ఆశయ సాధనకు పునరంకితం.. పర్వత సురేష్ నేతృత్వంలో ఎన్.డి.ఏ సంబరాలు



వరుపుల రాజా చిత్ర పటాలకు క్షీరాభిషేకాలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

వరుపుల సత్యప్రభ అనే నేను... ఈ మాటలు తొట్ట తొలి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో నిండు పౌర్ణమి, మంగళకరమైన శుక్రవారం రోజున ప్రతిధ్వనించాయి. ఈ 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం నేటి ఉదయం 9.46 నిమిషాలకు తొలి సభ కొలువు దీరింది. చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, మిగతా ఎమ్మెల్యేలతో ప్రోటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో కాకినాడ జిల్లా పెద్దాపురం రెవిన్యూ డివిజన్ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి దివంగత నేత వరుపుల రాజా వారసులుగా ఆయన సతీమణి వరుపుల సత్యప్రభ కూడా ఎంతో సంతోషం, ఉద్విగ్నతకు గురవుతూ ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేసారు. ఎమ్మెల్యే కావాలనుకున్న రాజా చిరకాల వాంఛను సత్యప్రభ ప్రమాణం స్వీకారంతో నిజం చేసారు. రాజా ఆశయ సాధనలో ఆయన ఆజీవ కాలంలో సతీమణి ఆయన వెన్నంటి ఆయనకు చేదోడువాదోడుగా ఉన్నారు. ఆయన చేపట్టిన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి భాధ్యతలను రాజా మరణానంతరం నెల రోజుల తర్వాత పార్టి శ్రేయస్సు, పార్టీ శ్రేణుల మేలు కోరి ఆ బాధ్యతలను కాస్తా పార్టీ పెద్దల అండలతో సత్యప్రభ తన భుజస్కంధాలపై వేసుకుని మొక్కవోని కార్య దీక్షతో నియోజకవర్గం ప్రజలకు ప్రతిపక్ష నేతగా, పెద్ద దిక్కులా శివంగిలా నిలబడ్డారు. రాజా ఆశయ సాధనకు ఈ 2024 ఎన్నికల్లో 38,046 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన ఆమె ప్రమాణ స్వీకారం చేయడానికి శాసన సభలో శివంగిలా లేచి నిలబడిన వెంటనే ఆమె రాజసం, మత్త ఏనుగు మందగమనాన్ని ప్రచార మాధ్యమాల్లో వీక్షించిన నియోజకవర్గ ప్రజానీకం ఆమెకు జేజేలు పలికారు. వరుపుల రాజా అమర్ రహే అంటూ నినదించారు. ఆనంద డోలికల్లో మునిగి తేలియాడారు. ఎమ్మెల్యే సత్యప్రభ తర్వాత నియోజకవర్గ పార్టీ పెద్ద దిక్కు, సీనియర్ నేత పర్వత సురేష్ నేతృత్వంలో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతీ గ్రామంలోనూ ఎక్కడికక్కడ కేకులను కోసి పరస్పరం పంచుకుని, వరుపుల రాజా చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజా ఆశయ సాధనలో నిన్నిటి వరకూ పార్టీ నాయకురాలిగా ఉన్న సత్యప్రభ కాస్తా ఇక ప్రజాస్వామ్య సౌధం శాసన సభ వేదికగా ప్రజాప్రతినిధిగా రాజా ఆశయ సాధనకు పునరంకితం కావడం పట్ల ఎన్.డి.ఏ నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలూ ఈ అంబరాన్ని అంటిన వేడుకలతో తమ కృతజ్ఞతా భావాన్ని ప్రకటించు కున్నారు. 1955 నుంచి ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో తొలి మహిళా ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ అయితే రెండో మహిళా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కావడం ఒక విశేషమైతే ... ఈ ఇరువురూ కూడా తెలుగు దేశం పార్టీ వారే కావడం మరో విశేషం. తెలుగుదేశం పార్టీలో తిరుగులేని నేతగానూ, ప్రజా సేవకుని గానూ పేరుగాంచిన దివంగత పరుపుల రాజా ఆశయ సాధన కోసం ఆయన బాటలోనే రాజా సతీమణి ఎమ్మెల్యే సత్యప్రభ ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందుతారని ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో సురేష్ గృహంలో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని పర్వత సురేష్, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ , కార్యకర్తలు దివంగత రాజా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసారు. అనంతరం వరుపుల రాజా అమర రహే, జై సత్యప్రభ, జై తెలుగు గుదేశం, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన వరుపుల సత్యప్రభ భారీ విజయాన్ని కైవసం చేసుకున్న అనంతరం నేడు రాష్ట్ర శాసనసభలోఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసారన్నారు. నియోజకవర్గంలో మెట్ట ప్రాంతం అధికంగా ఉండడంతో రైతులకు సాగు నీటి సమస్యను, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుడతారని అభిప్రాయపడ్డారు.

## బీజేపీ వైపు.. వైసీపీ ఎంపీల చూపు

దక్కించుకుంది. నాడు కేంద్రంలో కీలక బిల్లుల ఆమోదంలో వైసీపీ మద్దతుగా నిలిచింది. రాజ్యసభలో 11 స్థానాలు ఉన్న వైసీపీ..పలు సందర్భాల్లో కేంద్రానికి మద్దతు విషయంలో కీలకంగా మారింది. ఇప్పుడు తాజా ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. రాజ్యసభలో అదే బలం కొనసాగుతున్నా .. లోక్ సభలో మాత్రం నలుగురే సభ్యులు ఉన్నారు. ఈ సమయంలోనే వైసీపీ సభ్యులు బీజేపీతో టచ్ లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. తాజాగా బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. బీజేపీలో చేరేందుకు వైసీపీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి నాయకత్వంలో ఆ పార్టీ ఎంపీలు ప్రయత్నిస్తున్నారని చెప్పుకొచ్చారు. అవినాశ్ రెడ్డి మినహా వారంతా బీజేపీలో చేరేలా మిథున్ రెడ్డి ఒత్తిడి తెస్తున్నారని వివరించారు. బీజేపీ నుంచి సానుకూల స్పందన రాకపోయినా..వైసీపీ ఎంపీల ప్రయత్నం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. మిథున్ తన తండ్రి పెద్దిరెడ్డిని సైతం బీజేపీలో చేరాలాని ఒత్తిడి చేస్తున్నారని ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. దీంతో..ఇప్పుడు వైసీపీ ఎంపీలు బీజేపీ బాట పడతారా..లేక ఈ ప్రచారం ఖండిస్తారా అనేది తేలాల్సి ఉంది.

## కేసీఆర్‌కు పోచారం భారీ షాక్ !

హస్తం గూటికి చేరడంతో కేసీఆర్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. జగన్‌పై పార్టీ నేతల అసంతృప్తి..అదే తప్పు చేస్తున్నారా..? బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి రూ. 300 కోట్ల మైనింగ్ అక్రమాలు: ఈడీ ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి పోచారం ఎన్నో సేవలు అందించారని చెప్పారు. పోచారం సలహాలు, సూచనలు తీసుకునేందుకు వచ్చామని చెప్పారు. పోచారం సూచనలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సముచిత గౌరవం కల్పిస్తామని సీఎం రేవంత్?హామీ ఇవ్వడం గమనార్హం. రైతు రుణమాఫీ విధివిధానాలపై ఇవాళ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. జామాబాద్?జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పోచారం సహకారం తీసుకుంటామన్నారు. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకునిపోతామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ లో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి, టిపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జానా రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి: బీఆర్ఎస్‌కు మరో షాక్ తప్పదా!? మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోచారం ఇంట్లో సీఎం రేవంత్ ఉండగానే ఇంటి బయట బీఆర్ఎస్‌నేతలు నిరసనలకు దిగారు. పోచారం నివాసం వద్ద బాల్క సుమన్?, బీఆర్ఎస్‌నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్‌నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్?, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో బాల్క సుమన్, బీఆర్ఎస్‌నేతలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడ్నుంచి తరలించారు.

## మరో షాక్ !

జూలై మూడవ తేదీ వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం మార్చి 15వ తేదీన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆపై కవితను కోర్టు ముందు హాజరు పరచడం కవితకు జ్యూడిషియల్ రిమాండ్ విధించడం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు కవిత ఈ కేసులో బెయిల్ కోసం విఫల యత్నాలు చేసి ఫెయిల్ అయ్యారు.

కవిత బయటకు రాకుండా ఈడీ, సీబీఐ వాదనలు

ఇదిలా ఉంటే ఈడి కేసులతో పాటు సిబిఐ కూడా అవినీతి ఆరోపణలతో కవితపైన కేసు పెట్టింది. దీంతో అటు ఈడీ కేసును, ఇటు సిబిఐ కేసును ఎదుర్కొంటుంది కవిత. కోర్టులో బెయిల్ కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారి ఈడి, సిబిఐ బలమైన వాదనను వినిపిస్తూ కవితకు బెయిల్ రాకుండా చేస్తున్నాయి. కోర్టులో వాదనలు వినిపించిన ప్రతిసారి ఈడి, సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లో కవిత పాత్రపైన కీలక విషయాలను వెల్లడిస్తున్నాయి.

## యోగాతో ఒత్తిడి దూరం





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వానికి ప్రతీకైన యోగాను అభ్యసిస్తే ఆధునిక కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని జయించ వచ్చునని ప్రముఖ యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాభ్యసకులు అందరూ కలిసి యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణికృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ యోగాను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ రోజు ప్రతీ ఒక్కరూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. గత కొన్నేళ్లుగా గ్రామంలో, పాఠశాలల్లో ఉచితంగా సామాజిక దృక్పథంతో చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఉచితంగా యోగాసనలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం యోగాడేను పురస్కరించుకుని ప్రత్యేక యోగాసనాలు వేశారు. యోగాడే కార్యక్రమంలో సత్తి సుబ్బారెడ్డి, వెలగల సీతాదేవి, పడాల రాణి, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## తీరు మారని బిజెపి

సాధారణ ఎన్నికల్లో దేశ ప్రజానీకం మొట్టికాయ వేసి, మెజార్టీ కోసం ఇతర పార్టీలపై ఆధారపడేటట్లు చేసినా నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వ తీరులో మార్పు కనపడటం లేదు. గతంలో మాదిరి అవే ఏకపక్ష విధానాలు, నిరంకుశ పోకడలను కొనసాగిస్తోంది. ప్రముఖ రచయిత్రి అరుంధతీ రారుపై ఉగ్రవాద నిరోధక చట్టం (ఉపా) ప్రయోగానికి అనుమతి ఇవ్వడమే దీనికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో నడిచే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె సక్సేనా ఈ మేరకు జారీ చేసిన ఆదేశాలు దేశవ్యాప్తంగా ఇప్పుడు చర్చనీయాంశమైనాయి. అరుంధతీ రారుతో పాటు కాశ్మీర్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోఅంతర్జాతీయ న్యాయశాస్త్ర మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్ హుస్సేన్‌ను కూడా ఈ చట్టం కింద విచారణకు గవర్నర్ అనుమతించారు. ఇది ఇప్పటి కేసు కాదు. పోలీసులు చెబుతున్న ఈ సంఘటన జరిగి పుష్కర కాలం దాటిపోయింది. ఎప్పుడో 14 సంవత్సరాల క్రితం జరిగి సంఘటనను తవ్వి తీసి, ఏకంగా ఉపా వంటి క్రూరమైన చట్టాన్ని ప్రయోగించడానికి సిద్ధం కావడంలోనే కేంద్ర ప్రభుత్వ కుటిలత్వం స్పష్టమౌతోంది. ఈ ఫైలే గత ఏడాది గవర్నర్ ముందుకు వచ్చినప్పుడు ఉపా చట్టం కింద కేసు పెట్టాలన్న పోలీసుల ప్రతిపాదనను గవర్నర్ తిరస్కరించారు. అప్పట్లో ఐపిసి సెక్షన్ల కింద మాత్రమే కేసు నమోదు చేయాలని ఆదేశించడం గమనార్హం. 2010లో న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించేలా మాట్లాడారన్నది అరుంధతీ రారు ప్రభృతులపై ఆరోపణ! అదే జరిగి ఉంటే, ఆ ఉపన్యాసాల కారణంగానే వేర్పాటువాదం ఈ 14 ఏళ్ల కాలంలో బలపడిందని పోలీసులు ఆధారాలు చూపాలి. అవేమీ లేవు. పైగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత వేర్పాటువాదాన్ని అణచి వేశామని, కాశ్మీరాన్ని భూతల స్వర్గం చేశామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా లు పదే పదే దేశ వ్యాప్తంగా చాటింపు వేస్తూనే ఉన్నారు. అయినా, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రచయిత్రి, హక్కుల ఉద్యమకారిణిపై అతి క్రూరమైన చట్టం కింద కేసు పెట్టడానికి బరితెగించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంకేతాలేమిటి? ఈ కేసు విషయంలోనే కాదు. అనేక ఇతర అంశాల్లోనూ మోడీ సర్కారు పోకడలు ఇదే మాదిరి ఉన్నాయి. పార్లమెంటులో సాధారణ మెజార్టీ కోసం జనతాదళ్(యు), టిడిపి లపై బిజెపి ఆధారపడి ఉంది. అయినా, ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ వంటి కీలక అంశాలపై ఒక్క సానుకూల ప్రకటనయైనా నరేంద్ర మోడీ చేయకపోవడం గమనార్హం. గడిచిన పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరించిన విధానాలకు వ్యతిరేకంగానే దేశ ప్రజానీకం సాధారణ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఈ విషయం సుస్పష్టం. అయినా, ఆయన ఏర్పాటు చేసిన మంత్రి వర్గంలో ఇసుమంత మార్పు కూడా లేదు. గతంలో ఉన్న మంత్రులనే తీసుకోవడంతో పాటు, వారికి ఆ శాఖలనే అప్పగించారు. మంత్రి వర్గంలో ఒక్క ముస్లింకూ స్థానం ఇవ్వలేదు. ఇతర అధికారులే లేరన్నట్లు గతంలో పనిచేసిన పి.కె మిశ్రాను ముఖ్య కార్యదర్శిగా, జాతీయ భద్రతా సలహాదారునిగా అజిత్ దోవల్‌ను తిరిగి నియమించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పైసలు ఇస్తే దేనికైనా రిజిస్ట్రేషన్ !

### మార్కాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం...ఇష్ట రాజ్యం ?... అవినీతి అధికారిపై కరుణ ?






**ఒంగోలు, విశ్వంవాయిస్ :** ఎలా బతకాలి అన్న ఆలోచనతో మనిషి మొదటి అడుగు వేస్తాడు. తర్వాత బాగా బతకాలనుకుంటాడు. అందుకు డబ్బు సంపాదించాలనుకుంటాడు . తరువాత అధికారం వస్తే బాగుంటుంది అనుకుంటాడు . అయినా రానీ తృప్తి మరింత. మరింత ఆలోచనతో పయనిస్తుంటాడు. మార్కాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జాయింట్ 2 గా పనిచేస్తున్న రాధా కృష్ణమూర్తి అవినీతి మూడు పూలు ఆరు కాయలుగా విడుదలచుతున్నది. రెండు పడవల మీద కాలేసి సాగుతూ ఉంటాడు. మధ్యలో జారిపోతారు అనే విషయం మరిచిపోయి కార్యాలయం కొచ్చే క్రయ విక్రయ దారులను ఇబ్బంది పెట్టడంలో పుట్టుకతో పుట్టిన విద్య...ఇక్కడే అసలు ట్విస్టు ? మార్కాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2023 సంవత్సరంలో రాధాకృష్ణమూర్తి సబ్ రిజిస్టర్‌గా పనిచేసిన కాలంలో దస్తావేజులను పరిశీలించినట్లయితే ఎన్నో అవినీతి అక్రమాలు వెలుగులోకి వస్తాయని కార్యాలయం బయట బహి రంగంగా క్రయవిక్రయదారులు చెప్పుకుంటున్నారు. ఆ సబ్ రిజిస్టర్ సంపాదన మూడు పూలు ఆరు కారుగా విరుజల్లుతున్నది. గతంలో ఆ కార్యాలయం పని చేసే సిబ్బందితో గొడవలు పడి నట్లు సమాచారం. జాయింట్- 2 గా పనిచేస్తున్న రాధాకృష్ణమూర్తి ఆ వేధింపులు భరించలేక కిందిస్థాయి సిబ్బంది సెలవుల్లో వెళ్లిపోయినట్లు కూడా తెలుస్తుంది. క్రయ విక్రయదారులను ఒప్పందం కుదుర్చు కొంటాడు? రిజిస్ట్రేషన్ రైట్ రైట్ అని క్షణంలో ప్రక్రియ పూర్తి చేస్తాడు. లేనిపక్షంలో ఎక్కడ వేసిన గొంగడి అనే సామెతగా అక్కడే ఉండి పోవాల్సిందే. మార్కాపురం జాయింట్-2 రాధా కృష్ణమూర్తి సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రికార్డులను పరిశీలించినట్లయితే ప్రభుత్వ భూములను కూడా ప్రైవేటు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి లక్షల రూపాయలు తమ ఖాతాలోకి జమ చేసుకున్నాడని కార్యాలయం పనిచేసే సిబ్బంది చెప్పుకోవడం గమనార్హం. గతంలో మంగళగిరి సబ్ రిజిస్టర్ గా పనిచేసినప్పుడు కూడా వివాదాల్లో చిక్కుకున్నట్లు సమాచారం. అధికారి ఎక్కడ విధులు నిర్వహించిన వివాదాల్లో మొదటి స్థానంలో ఉంటున్నాడని కార్యాలయంలో పనిచేసే చిరుద్యోగులు చెప్పుకుంటున్నారు. దేవదాయ శాఖ భూములు కూడా, ప్రైవేటు వ్యక్తులకు అక్రమ రిజిస్ట్రేషన్ చేసి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకున్నాడని బహిరంగ కార్యాలయంలో పనిచేసే ప్రైవేట్ వ్యక్తులు చెప్పుకుంటున్నారని సమాచారం. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రైవేటు వ్యక్తులను కార్యాలయంలోకి రానివ్వకూడదు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేటు వ్యక్తులకు రికార్డు రూము తాళాలను వాళ్లకు అప్పగించి మీ ఇష్టం వచ్చినట్లు ఏదైనా చేసుకోండి నాకు కావాల్సింది నగదు బహిరంగంగా చెబుతున్నాడు. వివాదాల్లో ఉన్న వారసత్వ ఆస్తిని కూడా రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం అక్రమ రిజిస్ట్రేషన్ కు మార్కాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం జిల్లాలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది అనడంలో అతిశయోక్తి లేదు. ఉన్నతాధికారి అన్నదండలు రాజకీయ నాయకులు చేదోడు వాదోడు వెరసి. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. రిజిస్ట్రేషన్ శాఖలో జాయింట్ -2 కనుసైగల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగాల్సిందే. ఈ మధ్యకాలంలో బదిలీల ప్రక్రియ వస్తుందని తెలిసి ఇక్కడే నేను సబ్ రిజిస్టర్ గా కొనసాగుతాను మీకు ఎలాంటి భయం వద్దు జాయింట్ 2 సబ్ రిజిస్టర్ రాధాకృష్ణమూర్తి బహిరంగంగా చెబుతున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మార్కాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే అవినీతి అక్రమాల మీద ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

# భక్తి వాయిస్

## అర్జునుడికి ఊర్వశి పెట్టిన శాపం



మహాభారతంలో శ్రీకృష్ణుడికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్జునుడికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మార్గం చూపిన వాడు కృష్ణుడు అయితే మార్గాన్ని అర్థం చేసుకుని నడిచినవాడు అర్జునుడు. అంత గొప్ప అర్జునుడికి కూడా ఊర్వశి చేతిలో శాపం తప్పలేదు. అయినా సరే ఆ శాపాన్ని వరంగా మార్చుకోవడం అర్జునుడి గొప్పతనం, ఆయన తెలివి తేటలు, ధైర్య సాహసాలకు నిదర్శనం. అసలు అర్జునుడికి ఊర్వశి ఎందుకు శాపం పెట్టింది? దీని వెనుక కథ ఏంటి? దీన్నుండి అందరూ తెలుసుకోవాల్సింది ఏంటి? మహాభారతంలో పాండవులు అజ్ఞాతవాసం చేస్తున్నప్పుడు వారి ఆజ్ఞాత వాసాన్ని భంగం చేయాలని దుర్యోధనుడు చాలా ప్రయత్నాలు చేస్తాడు. అయితే పాండవులు చాకచక్యంగానూ, తమ తెలివి తేటలతోనూ తమ అజ్ఞాతవాసాన్ని పూర్తీ చేస్తారు. ఇలా వనవాసం, అజ్ఞాతవాసం పూర్తైనా సరే దుర్యోధనుడు పాండవులకు హస్తినాపుర రాజ్యాన్ని కానీ, రాజ్యంలో భాగాన్ని కానీ ఇవ్వడానికి ఒప్పుకోడు. దీంతో పాండవులు తమ బలాన్ని పెంచుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తారు. ధర్మరాజు అర్జునుడితో ఇంద్రలోకానికి వెళ్లి ఇంద్రుని దగ్గర ఆయుధాలు సంపాదించమని చెబుతాడు. దీంతో అర్జునుడు శివపార్వతుల గూర్చి తపస్సు చేసి వారి నుండి ఇంద్రలోకానికి వెళ్లే అర్హత పొందుతాడు. ఇంద్రలోకంలో అర్జునుడు ఆయుధాలు సంపాదించడం పూర్తయ్యాక అక్కడి నుండి వెనుదిరుగుతాడు. అయితే ఇంద్రుడు అర్జునుడితో నువ్వు ఆయుధాలు సంపాదించడం, వాటిని ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నావు కానీ నృత్యం నేర్చుకోలేదు. కాబట్టి నృత్యం కూడా నేర్చుకో అని చెబుతాడు. ఇంద్రుడి మాటకు సరేనని అర్జునుడు నృత్యంలో నైపుణ్యం సంపాదించడానికి ఇంద్రలోకంలో ఉండే అప్సరసల నృత్యాన్ని నిశితంగా పరిశీలించడం మొదలుపెడతాడు. అయితే ఇంద్రలోకంలో ఉన్న అప్సరసలలో ఊర్వశి అర్జునుడిని గమనించి, అతను తన మీద ఇష్టంతో అలా గమనిస్తున్నాడేమో అనుకుంటుంది. తనను వివాహం చేసుకోమని అర్జునుడిని అడుగుతుంది. కానీ అర్జునుడు మాత్రం.. ఇంద్రుడు నాకు తండ్రి లాంటివాడు. ఆయన స్నేహితురాలివైన నువ్వు నాకు తల్లితో సమానం. నాకు మీ మీద అలాంటి ఉద్దేశ్యం లేదని చెబుతాడు. దీంతో ఊర్వశికి కోవం వస్తుంది. అర్జునుడు తన రూపాన్ని, తనలో ఉన్న పౌరుషాన్ని, తన ప్రతిభను చూసి గర్వపడుతున్నాడని అనుకుని, ఇవన్నీ మర్చిపోయి నువ్వు నపుంసకుడుగా మారిపోతావని శపిస్తుంది. ఇలా అర్జునుడు ఊర్వశి చేతిలో శపించబడ్డాడు. కానీ అర్జునుడు ఈ శాపాన్ని కూడా వరంలా మార్చుకున్నాడు. తనకు ఊర్వశి శాపం ఇచ్చిన విషయం ఇంద్రుడితో చెబుతాడు. ఇంద్రుడు ఈ శాపాన్ని పూర్తీగా తొలగించలేమని, కానీ నీ జీవితంలో నువ్వు అనుకున్న సమయంలో ఒక సంవత్సరం పాటూ నపుంసకుడిగా మారగలవని చెబుతాడు. అలా అర్జునుడు విరాట రాజు కుమార్తె ఉత్తరకు నృత్యం, సంగీతం నేర్పిస్తూ బృహన్నలగా కొన్నాళ్లు నపుంసకుడిగా మారతాడు. దీన్ని బట్టి అర్థం అయ్యేది ఏంటంటే.. మనిషికి శాపంలా అనిపించే విషయాలను కూడా జీవితంలో వరంగానూ, తమ జీవితానికి ఉపయోగపడే విధంగానూ మార్చుకోవచ్చు.

# హెల్త్ వాయిస్

## లిచీతో ఆరోగ్యం



ఇప్పుడు మార్కెట్లో ఎక్కడ చూసినా లిచీ పండ్లు కనిపిస్తున్నాయి. చూడటానికి ఆకర్షణీయంగా ఉన్న ఈ పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి బయటపడేందుకు సహాయపడతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. చర్మ రక్షణకు దోహదపడతాయి. ఈ పండ్లతో జ్యూస్‌లు, జెల్లీలు, శీతల పానీయాలను కూడా తయారు చేసుకోవచ్చు. లిచీ పండ్లలో విటమిన్ సి, విటమిన్ డి, మెగ్నిషియం, రైబో ఫ్లేవిన్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. బరువు తగ్గాలని అనుకొనేవారికి ఇవి చాలా మంచివి. ఈ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. వృద్ధాప్య చాయలు రాకుండా అడ్డుకుంటుంది. పోటాషియం అధికంగా ఉండటం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది.

## రేగి పండు.. ఆరోగ్యానికి మెండు



శీతాకాలంలో రేగిపండ్లు విరివిగా లభిస్తాయి. ఈ సీజన్‌లో దొరికే వీటిని తింటే.. ఎన్నో రోగాలు నయమవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో కీళ్లనొప్పులు బాధిస్తాయి. రేగిపండ్లను ఎక్కువగా తీసుకుంటే.. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. రేగిపండ్లు రక్తహీనత, నీరసం, గొంతునొప్పి వంటి సమస్యల్ని తగ్గిస్తాయి. రేగిపండ్లలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. వీటిని తినడం వల్ల ఇన్ఫెక్షన్‌ల బారినపడకుండా కాపాడుతుంది. రేగిపళ్లలో పొటాషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఐరన్, జింక్ పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తికి, ఆకలిపెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెబుతున్నారు.

# కెరీర్ వాయిస్

## పదో తరగతి అర్హతతో రైల్వే ఉద్యోగాలు




నిరుద్యోగులకు నార్త్ ఈస్టర్న్ రైల్వే ఓ శుభవార్తను అందించింది. మొత్తం 1104 అప్రెంటిస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎటువంటి రాతపరీక్ష లేకుండానే అర్హతగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. గోరఖ్‌పూర్‌లోని రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్- నార్త్ ఈస్టర్న్ రైల్వే.. ఎన్ఈఆర్ పరిధిలోని పలు యూనిట్లలో అప్రెంటిస్‌షిప్ శిక్షణకు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1104 అప్రెంటిస్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు అప్లయ్ చేయాలనుకునేవారు కనీసం 50 శాతం మార్కులతో పదో తరగతి, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అభ్యర్థులు ఇతర పూర్తి వివరాల కోసం ఈ వెబ్‌సైట్‌ను https://apprentice.rrcner.net సంప్రదించగలరు. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్, పెయింటర్, మెషినిస్ట్, టర్నర్, మెకానిక్ డీజిల్, ట్రిమ్మర్ ట్రేడుల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర పూర్తి వివరాలు.. ఈ పోస్టులకు మెట్రిక్యులేషన్, ఐటీఐ పరీక్షల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు రూ. 100 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 12.06.2024 నాటికి 15 నుంచి 24 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు మాత్రమే ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోగలరు. ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకునేందుకు జులై 11, 2024 చివరితేదీగా నిర్ణయించడమైనది. ఇందులో ఎంపికయినవారికి ఒక సంవత్సరం పాటు శిక్షణ వ్యవధి ఉంటుంది. పరీక్ష లేకుండానే..పదోతరగతి అర్హతతో పోస్టల్ శాఖలో కొలువులు.. డబ్బులు అడుగుతున్న టీడీపీ ఎమ్మెల్యే? ఖాళీగా ఉన్న యూనిట్లివే... మెకానికల్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్), సిగ్నల్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్ కంటోన్మెంట్), బ్రిడ్జ్ వర్క్‌షాప్ (గోరఖ్‌పూర్ కంటోన్మెంట్), మెకానికల్ వర్క్‌షాప్ (ఇజ్జత్‌నగర్), డీజిల్ షెడ్ (ఇజ్జత్‌నగర్), క్యారేజ్ అండ్ వ్యాగన్ (ఇజ్జత్‌నగర్), క్యారేజ్ అండ్ వ్యాగన్ (లఖ్‌నవూ జంక్షన్), డీజిల్ షెడ్ (గోండా), క్యారేజ్ అండ్ వ్యాగన్ (వారణాసి) యూనిట్లలో ఈ ఖాళీలున్నాయి.

## పదోతరగతి అర్హతతో పోస్టల్ శాఖలో కొలువులు




నిరుద్యోగులకు శుభవార్త.. ఎటువంటి రాతపరీక్ష లేకుండానే కేవలం పదోతరగతి అర్హతతో తపాలా శాఖలో భారీగా ఉద్యోగాలు విడుదల కానున్నాయి. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో వేల సంఖ్యలో గ్రామీణ డాక్ సేవక్ ఖాళీల భర్తీకి ప్రకటన జారీకి రంగం సిద్ధమైంది. ఇక, ఈ సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ రావాల్సి ఉండగా, సార్వత్రిక ఎన్నికల క్రమంలో ఈ నోటిఫికేషన్ ప్రక్రియ ఆలస్యం కానుంది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. గత సంవత్సరం జనవరిలో తపాలా శాఖలో 40వేల ఖాళీలకు నోటిఫికేషన్ వెలువడింది. ఇక, ఈ ఏడాది నోటిఫికేషన్ ప్రకటన వెలువడాల్సి ఉంది. పదో తరగతిలో సాధించిన మార్కులతో ఈ కొలువులు చేపడతారు. ఇక, ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకునే అభ్యర్థుల వయసు 18-40 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు వర్తిస్తుంది. ఈ ఉద్యోగాలకు ఎంపికైనవారు బ్రాంచ్‌పోస్టు మాస్టర్(బీపీఎం), అసిస్టెంట్‌బ్రాంచ్‌పోస్టు మాస్టర్(ఏబీపీఎం), డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. సొంత గ్రామంలోనే ఉద్యోగం పొందే అవకాశం ఉంటుంది. గ్రామీణ పోస్టల్ శాఖలో కేవలం 4 గంటలు మాత్రమే పని ఉంటుంది. నిరుద్యోగులకు శుభవార్త.. భారీగా పెరిగిన అసిస్టెంట్ లోకోపైలట్ పోస్టులు.. తెలుగు భాష, సైకిల్ తొక్కడం వచ్చినట్లయితే ఈ పోస్టల్ నోటిఫికేషన్ కి ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టును బట్టి రూ.10 వేల నుంచి రూ.12వేల శాలరీ తీసుకోవచ్చు. ఈ పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తే సరిపోతుంది. వీటితోపాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు గానూ ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ ఏబీపీఎం/ డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరు.

## భారీగా పెరిగిన కానిస్టేబుల్ (జీడీ) పోస్టులు




నిరుద్యోగులు స్టాఫ్ సెలక్షన్ కమీషన్ అదిరిపోయే శుభవార్తను అందించింది. కేంద్ర సాయుధ బలగాల్లో కానిస్టేబుల్/ రైఫిల్‌మ్యాన్ (జీడీ) పోస్టుల సంఖ్యను అమాంతం పెంచేసింది. ఈ మేరకు మొత్తం ఖాళీల వివరాలను సవరిస్తూ తాజాగా రివైజ్డ్ నోటీసును ఎస్ఎస్‌సి విడుదల చేసింది. గత సంవత్సరం నవంబర్‌లో 26,146 కానిస్టేబుల్, రైఫిల్‌మ్యాన్ పోస్టులకు ఎస్-ఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. తాజాగా ఆ నోటిఫికేషన్ సవరిస్తూ నోటీసును విడుదల చేసింది. ఆ నోటిఫికేషన్ సుమారు 20,471 పోస్టులను అదనంగా చేర్చింది. దీంతో మొత్తం ఖాళీల సంఖ్య 46,617కి చేరింది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా వివిధ సాయుధ బలగాల్లో మొత్తం 46,617 కానిస్టేబుల్ పోస్టులను ఎస్ఎస్‌సి భర్తీ చేయనుంది. హీరో విగ్గు పీకేసిన పోలీసులు.. రక్త పరీక్షలు, డీఎన్ఏ పరీక్షలతో కథ ముగిస్తున్న పోలీసులు ! ఇక, ఈ పోస్టులకు సంబంధించిన పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన ఆన్సర్ కీ కూడా ఏప్రిల్ 3న విడుదల చేశారు. దీనిపై అభ్యంతరాలను కూడా ఎస్ఎస్‌సి స్వీకరించడం జరిగింది. ఇక, త్వరలోనే ఈ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ పోస్టులకు ఎంపికవ్వాలంటే రాత పరీక్ష అనంతరం ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, మెడికల్ టెస్టులు, ధ్రువపత్రాల పరిశీలన, రిజర్వేషన్ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇక, ఈపోస్టుల్లో వివిధ కేటగిరీలు ఉన్నాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), సశస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్)లో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితోపాటు అస్సాం రైఫిల్స్ (ఏఆర్)లో రైఫిల్‌మ్యాన్ (జనరల్ డ్యూటీ) పోస్టులు కూడా ఈ నోటిఫికేషన్‌లోనే భర్తీ చేయనున్నారు. పరీక్ష లేకుండానే..పదోతరగతి అర్హతతో పోస్టల్ శాఖలో కొలువులు.. పెరిగిన మొత్తం పోస్టుల వివరాలు.. కానిస్టేబుల్(జనరల్ డ్యూటీ)/ రైఫిల్‌మ్యాన్(జనరల్ డ్యూటీ)లో మొత్తం 46,617 పోస్టులు ఉన్నాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్)లో మొత్తం 12,076 పోస్టులు ఉన్నాయి. ఇందులో పురుషులకు 10227 పోస్టులు, మహిళలకు 1849 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)లో మొత్తం 13,632 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో పురుషులకు 11,558 పోస్టులు, మహిళలకు 2,074 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
శనివారం/ జూన్/22/2024
www.viswamvoice.com




# ఆ బంకు పెట్రోల్‌లో నీళ్లు

**లబోదిబో మంటున్న వాహనదారులు**
**పొంతనలేని సమాధానం చెబుతున్న బంకు యజమాన్యం**
**పట్టించుకోని అధికారులు**



**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వాహనదారులారా మీ బైకు కు పెట్రోల్ ఆ బంకులో కొట్టిస్తున్నారా? ఈ సంఘటన చూడండి. చూసి మీ బైకు పాడవకుండా జాగ్రత్త పడండి. జగ్గంపేట మండలం, జె కొత్తూరు దుర్గమ్మ గుడి దగ్గర హెచ్ పి పెట్రోల్ బంకులో పెట్రోల్ ఒక బాటిల్లో కోట్టించగా ఆ బాటిల్లోనికి పెట్రోల్ తో పాటు నీళ్లు కూడా కల్తీ అయ్యి బాటిల్లోనికి నీళ్లు కలిసిన పెట్రోల్ వచ్చింది. ఆ బాటిల్లో సగం పెట్రోలు, సగం నీళ్లు ఉన్నట్టుగా కనిపించింది. ఈ సంఘటనపై పెట్రోల్ కొట్టించుకున్న వ్యక్తులు పెట్రోల్ బంకు యాజమాన్యంతో ఘర్షణకు దిగగా పెట్రోల్ బంకు దగ్గర ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పెట్రోల్ బంక్ యాజమాన్యం మాత్రం పొంతన లేని సమాధానం చెబుతున్నారని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. పెట్రోల్ బాటిల్ లో కొట్టించడం వలన ఈ తేడా కనిపించింది కానీ, బైకులో పెట్రోలు కొట్టిస్తే ఈ తేడా తెలియక బైకులు పాడైపోతాయని వాహనదారులు వాపోతున్నారు. ఈ బంకులో పెట్రోల్ కొట్టించిన బైకులు చాలా పాడైపోయాయని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి పెట్రోల్ బంకుల అనుమతులు రద్దు చేసి స్వచ్ఛమైన పెట్రోలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుకుంటున్నారు.





## ఉత్తమ సేవా పురస్కారం పొందిన డిప్యూటీ కలెక్టర్ మధుసూధనరావు

**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో కీలక బాధ్యతలు నిర్వహించిన డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూధనరావుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మదుసూధనరావు ఈ అవార్డును అందుకున్నారు. ఎన్నికలను సమర్ధవంతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో కీలక బాధ్యతలు నిర్వహించినందుకుగాను ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మదుసూధనరావు విలేకరులతో మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవీఎం) జిల్లా నోడల్ అధికారిగా, అలాగే సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రిపరేషన్ జిల్లా నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నిర్వహించిన ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడంలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**ప్రతీఒక్కరూ యోగాను తప్పక అలవాటు చేసుకోవాలి**
**ఏరియా ఆసుపత్రి ఆయుర్వేద వైద్యులు డా.జీజుల రాకేష్**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డా.రాజశేఖర్ రెడ్డి**



**భద్రాచలం, విశ్వంవాయిస్ న్యూస్ :** యోగాతో మానవ జీవితంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతీఒక్కరూ యోగాను తమ జీవితంలో తప్పక అలవాటు చేసుకోవాలని భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆయుర్వేద వైద్యులు డా.జీజుల రాకేష్ పేర్కొన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రి ఆవరణలో డా.జీజుల రాకేష్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డా.రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజూ యోగాను తప్పక అలవాటు చేసుకోవాలని అన్నారు. జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. యోగా వలన మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి గుర్తింపు వచ్చిందని తెలియపరుస్తూ యోగ వలన కలిగే లాభాలను గురించి వివరించారు. అందరికి యోగా ద్వారా శారీరక దృఢత్వం మరియు మానసిక ప్రశాంతత లభిస్తాయని అన్నారు. ప్రతిరోజూ యోగ అలవాటుగా చేసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు మరియు మానసిక రుగ్మతలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం చిన్న వయసుల్లోనే అనేక శారీరక సమస్యలు వస్తున్నాయని, వాటిని అధిగమించడానికి యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. శరీరాన్ని చైతన్యపరిచే వ్యాయమాలు మనస్సును నియంత్రించే 14 రకాల ప్రాణయామాలతో వ్యాధి నిరోధక శక్తి పెంచి పూర్తి ఆరోగ్యంతో ఉంటారని, సర్వరోగ నివారణకు యోగా ఎంతోగానో తోడ్పడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారులు , నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి హైస్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం




**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వెదుళ్ళ పల్లి హైస్కూల్ నందు ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండడమే కాకుండా అనేక వ్యాధులకు దూరంగా ఉంటారని యోగ అంటే కలయిక అని ఆత్మను పరమాత్మను కలపటమే అని వక్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారాలు ,సూక్ష్మ వ్యాయామాలు, మెడ, కళ్ళతో చేసే వ్యాయామాలు, ఉత్తమ ఆసనం, సర్వాంగాసనం నౌకాసనం, మరకత ఆసనాలు, కపాల బాచి ప్రాణ మాయ, భుజంగాసనాలు, అనులోమా విలోమా ప్రాణాయామం, బ్రహ్మానాదం మెడిటేషన్, అందరితో చేయించారు. కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, పలువురు సీనియర్ నాయకులు ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు, యోగ ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రన్న "శపథం" పవన్ "పంతం" నెగ్గింది

**తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగల శ్రీనివాస్ హర్షం**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో చంద్రన్నను అన్ని విధాలుగా అగౌరవ పరచడంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మట్టి కరిపించి ప్రజల ఆశీస్సులతోనే మళ్ళీ అసెంబ్లీలో అడుగు పెడతానని శబ్దం చేసి సభనుండి వైతొలగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరల తెలుగు ప్రజల అఖండ అభిమానం సాక్షిగా అసెంబ్లీలో అడుగు పెట్టడం తెలుగు జాతికే గర్వకార ణంగా ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విశ్వం వాయస్ న్యూస్ తో మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల కిందట అసెంబ్లీలో వైకాపా శ్రేణులు చంద్రబాబు నాయుడుని కించపరుస్తూ అవహేళన చేసిన సంఘటనలు నేటికీ తెలుగు వారి గుండెల్లో రగులుతూనే ఉన్నాయన్నారు. జగన్కు ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని సద్వినియోగం చేసుకోవడం చేతకాక వాపును చూసి బలుపు అన్న చందనంగా ప్రవర్తించి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం అన్నదే లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలుకుతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి నేడు కనీస ప్రతిపక్షా హోదా కూడా లేకుండా పోయిందన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సర్వసాధారణమని, అధికార మదం తలకెక్కకూడదన్నారు. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవ రంలో పనికట్టుకుని ఓడించి పార్టీనే సర్వనాశ నం చేయాలని కంకణం కట్టుకున్నారు. జనసేన పార్టీ నెగ్గిన ఒక్క ఎమ్మెల్యేను వైసిపిలో చేర్చుకొని విర్రవీగరన్నారు. దీంతో పవన్ వైసిపి వ్యతిరేక ఓటు చీలకుండా దాన్ని ఆయుధంగా చేసుకుని జగన్ ని ఇంటికి పంపిస్తానని శపథం చేశారు. దీనిలో భాగంగా తెదేపాకు కష్ట కాలంలో వెన్నుదన్నుగా నిలుస్తూ కూటమిని ఏకతాటిపై తీసుకురావడానికి ముఖ్య భూమిక పోషించి జగన్ కు కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేసి అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ చురుకైన పాత్ర పోషిస్తూ శపథం నెరవేర్చుకొని అందరి మన్ననలతో హౌరా అనిపించుకున్నారు. నేడు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా కొణదల పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి పక్క ప్రణాళికలతో వెళ్లడం హర్షించదగ్గ విషయమన్నారు.


# రాములోరి సన్నిధిలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు.. మేళతాళాలతో ఘన స్వాగతం పలికిన అర్చకస్వాములు**




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలం నుండి జిల్లా కలెక్టర్ గా పదోన్నతిపై బదిలీ అయిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించారు. ఆయన శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకులు సాయిబాబా , అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.

ముందుగా బలపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మవారిని, శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి స్వామివారి పట్టు వస్త్రాలు , తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిఈ రవీంద్రావు , అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై ప్రతీ ఏటా జూన్ 20న రెవిన్యూ దినోత్సవం

## శంఖవరంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇకపై ప్రతీ ఏటా జూన్ 20 న రెవిన్యూ దినోత్సవాన్ని ఖచ్చితంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని, ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ (జీవో ఎంఎస్ నెం.81) విడుదల చేసిందని తాహసిల్దార్ వి.రాజకుమారి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ఈస్ట్ ఇండియా పాలకుడు వారన్ హేస్టింగ్ 1772 లో కలెక్టర్ వ్యస్థను తీసుకుని వచ్చి రెవెన్యూ శాఖకు అనుసంధానించి భూమి శిస్తును సులభతరం చేశారని గుర్తుచేశారు. 1786 జూన్ 20 న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారు. ఇప్పుడు 238 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డే ను ప్రకటించడం విశేషమని ఆమె పేర్కొన్నారు. అప్పట్లో న్యాయ, రెవెన్యూ సదస్సును కలిపి కచేరి అని పిలిచేవారని అన్నారు. అందులో ఎవరు ప్రవేశించాలన్నా దండాలు దేవరా అంటూ నమస్కారం చేయాల్సిందేనని ఒకప్పుడు విన్నామని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. బ్రిటీష్ కాలం నుంచి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యూశాఖ పనిచేస్తోందని చెప్పుకొని వచ్చారు. నిజానికి బ్రిటీష్ పాలనకు ముందే మన దేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రజా పరిపాలనలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకంగా పని చేస్తోందని వివరించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రతి పనికి, కార్యక్రమానికి, ప్రతి వ్యక్తికి పుట్టుక నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ అనుసంధానం కలిగి ఉన్నదంటూ వివిధ సేవలను వివరించారు. సమాజంలో అన్ని రంగాల్లో కీలకమైనదిగా, ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూశాఖ ముందు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుంది అన్నారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే కీలకమైనది రెవెన్యూశాఖ అని, అలాగే దేశంలో ఎన్నికలు నిర్వహిచాలంటే కీలక పాత్ర పోషించేది ఒక్క రెవెన్యూశాఖేనని అన్నారు. రెవెన్యూశాఖ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే రెవెన్యూ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలి సారిగా ప్రవేశ పెట్టినట్లు ఆమె వివరించారు. రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రజా ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది అన్నారు. రెవెన్యూశాఖ అధికారులు ఓర్పు, సహనంతో విధులను నిర్వర్తించాలని, ప్రతి రెవిన్యూ ఉద్యోగి రోజు రోజుకు తాజా విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ తమను తాము నవీకరించుకుంటూ విధులను నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలను సాధించొచ్చని తాహసిల్దార్ వి.రాజకుమారి వివరించారు. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగి బాబ్జీని ఘనంగా సన్మానించారు. డిప్యూటీ తాహసిల్దార్ మారే కార్తీక్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బసవా రేవతి, వీఆర్వోలు ఉండ్రాసపు శ్రీనివాస్, ముప్పిడి సత్యనారాయణ, తిరుమలనీడి సీతారాం, కె.వీరలక్ష్మి, వేల్పుల నరేష్, వాడపల్లి ప్రసాద్, కాకర శ్రీరాములు, బందిలి సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, మౌనిక, లోవరాజు, కార్యాలయం ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ నాగం వీరసూర్య వెంకట రామారావు, కంప్యూటర్ ఆపరేటర్ యర్రా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## యోగాతో శారీరిక మానసిక ఆరోగ్యం

**సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్రహం**
**పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**




**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాచలం పట్టణంలోని సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్రహం మాట్లాడుతూ యోగా ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందిస్తుందని తెలియజేశారు. శారీరక రుగ్మతలను పోగొట్టి ఆరోగ్యంగా మానవుడు జీవించేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ , గైడ్స్ పాఠశాల విభాగం పద్మాసనం , వజ్రాసనం వంటి వివిధ ఆసనాలను ప్రదర్శించి విద్యార్థులకు నేర్పించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి తమ పాఠశాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ డాక్టర్ రాధామంజరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సీఎస్ఐ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

**టిడిపి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు చేతుల మీదుగా కార్యక్రమం**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలోని సిఎస్ఐ పాఠశాలలో పేద విద్యా ర్థులకు రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను టిడిపి జిల్లా సీనియర్ నాయ కులు పాటి చలపతిరావు ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు పాటి చలపతిరావు మాట్లాడుతూ ఉపాధ్యా యులు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని గుర్తు చేశారు. అనంతరం కొద్దిసేపు విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, వార్డు మెంబర్ అలవాల వెంకటరావు, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జీ బాచినేని శ్రీకాంత్, దాడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులు మీదగా ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీఓ కృష్ణ మోహన్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

2024 ఎన్నికల విధులు నిర్వహణకు సంబంధించి సమర్ధవంతంగా పనిచేసినందుకు అల్లవరం ఎంపీడీవో బీ.కృష్ణ మోహన్‌కు ప్రశంస లభించింది. ఎంసీసీ విభాగంలో జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ప్రశంస పత్రం, జ్ఞాపిక శుక్రవారం అందుకున్నారు.మండల డవలప్మెంట్ అధికారిగా పలు అభివృద్ధి పనులు చేపడుతూ ,సమస్య ఉంది అని తెలిసిన వెంటనే స్పందించి పరిస్కారం చేస్తూ ప్రజలచే కూడా ఎంపీడీఓ కృష్ణ మోహన్ ప్రశంసలు పోందుతున్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా

# మండల శాఖ ఆధ్వర్యంలో హైస్కూల్ ప్రాంగణంలో యోగా డే



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్ :**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిజెపి కొత్తపేట మండల శాఖ ఆధ్వర్యంలో కొత్తపేట హైస్కూల్ ప్రాంగణంలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అర్ ఎస్ ఎస్ బసవ రాజు,ఆంజనేయులు శిక్షణలో ప్రాణాయామం, యోగాసనాలు తో పాటు దైనందిక జీవితంలో యోగా ద్వారా శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఒత్తిడి ఉండదని మాట్లాడారు,ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,మండల అధ్యక్షులు పాలాటి మాధవ స్వామి, అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ళ సత్యనారాయణ,కముజు శివ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని యాజమాన్య పాఠశాలల్లో

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాదరావు,పాచ్చా సాహెబ్



**కొత్తపేట ఆత్రేయపురం. విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆత్రేయపురం మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో ఘనంగా నిర్వహించామని మండల విద్యాశా ఖాధికారులు వర ప్రసాదరావు, పాచ్చా సాహెబ్ అన్నారు. ఉచ్చిలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడంవల్ల కలిగే ప్రయోజనాలను విద్యా ర్థులకు వివరించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసుకి,ముసలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగ డే సందర్భంగా శ్రీ సమితా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కాలేజీలో

# విద్యార్థులు, సిబ్బంది యోగా కార్యక్రమం



**కొత్తపేట రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :**

రావులపాలెం గ్రామంలోని శ్రీ సమితా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కాలేజీలో విద్యార్థులు మరియు సిబ్బంది యోగా డే జరుపుకున్నారు. కాలేజీ మైదానంలో యోగా శిక్షకులు ఆసనాలు మరియు శ్వాసాయామాలు నేర్పించారు. విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ యోగా ప్రాముఖ్యత గురించి చెప్పారు.యోగా ఆరోగ్యానికి మంచిది, అని అన్నారు.డైరెక్టర్ దినేష్ మాట్లాడారు.యోగా శరీరానికి మరియు మనసుకు మంచిది, అని చెప్పారు.లెక్చరర్లు మాట్లాడి,యోగాను ప్రతిరోజూ చేయమని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కాలేజీ ప్రయత్నాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని చెప్పారు.కాలేజీ ప్రతి సంవత్సరం యోగా డే జరపాలని అనుకుంటోంది అని యోగా డే విజయవంతంగా అందరిని ఒకచోట చేర్చింది. కాలేజీ భవిష్యత్తులో కూడా యోగాను ప్రోత్సహించాలని ఆశిస్తోంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బాల్య వ్యవస్థ నుండి యోగాను అలవర్చుకోవాలి

# ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు



**ఏలేశ్వరం,ప్రత్తిపాడు,విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ ప్రతిభ విద్యాలయలో చిన్నా రులు విద్యార్థులు ప్రపంచ యోగా దినోత్సవ వేడుకను నిర్వహించారు.ఈ యోగా దినోత్సవంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ మానవాళికి పతంజలి ప్రసాదించిన అద్భుత వరం యోగా విజ్ఞానమని తెలియచేస్తూ అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులతో పాటు ప్రజలందరూ యోగాను ఆచరిస్తే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు,విద్యాలయ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,లీడ్ ఎసి రాణి,ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు రాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ సుజాత,పిఈటి శివ,ఉపాధ్యాయులు చంద్రరాణి, ఆషారాణి,సత్య మొదలవారు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యర్రవరం సియస్‌సి ఆధ్వర్యంలో

# విజ్ఞాన జ్యోతి కాలేజ్‌లో అవగాహన



**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఏలేస్వరం మండలం యర్రవరం విజ్ఞాన జ్యోతి కాలేజ్ ప్రాంగణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగ సన్నివేశాలను వీడియో ద్వారా విద్యార్థినులకు సి యస్ సి, వి ఎల్ ఈ రమాప్రభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో యోగా గురువు ఆర్,ఎస్,ఎస్, సంపర్గ్ ప్రముఖ్ తోట వీరరాఘవ రావు కాలేజీ విద్యార్థులకు యోగ పట్ల అవగాహన పలు ఆసనాలను విద్యార్థులకు చూపుతూ యోగ విశిష్టతను తెలిపారు. విద్యార్థిని విద్యార్థులుతో పాటు ప్రజలందరూ యోగాను ఆచరిస్తే శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసము తో ఉంటారనితెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా యోగా తోడ్పడుతుందనిఅన్నారు. యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతంగా తయార వుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో వి యల్ ఇ రమాప్రభా,తోట వీర రాఘవరావు, విజ్ఞాన జ్యోతి జూనియర్ కాలేజ్ చైర్మన్ భద్ర లక్ష్మి ,ప్రిన్సిపల్ఏ డైరెక్టర్ వెంకటరమణ, నైపుణ్య కాలేజ్ డైరెక్టర్ సత్య ,పలువురువిద్యార్థినులు పాల్గొన్నారు

## ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసిన

# ప్రిన్సిపాల్ రాజశేఖర్



**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏలేశ్వరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వరండాలో ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎస్. రాజశేఖర్ తన సొంత నిధులతో ఇనుప గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ వరండాలో సెక్యూరిటీ లేక రాత్రి సమయాలలో మద్యం సేవించి బాటిల్ను పగలగొడుతున్నారని ఉదయం విద్యార్థులు కళాశాలకు వచ్చే సమయానికి వరండా అంతా చిందవందరగా తయారు చేస్తున్నారని అందుకే నా సొంత నిధులు రెండు లక్షల 50 వేల రూపాయలతో గ్రిల్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరుకున్న

# సిపిఎఫ్ కార్మికుల ధర్నా



**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏలేశ్వరం: పశ్చిమగోదావరి జిల్లా గణపవరం లో గల సిపిఎఫ్ ఫ్యాక్టరీ నుండి నిర్దాక్షిణ్యంగా కార్మికులను తొలగించడం నిరసిస్తూ మండలంలోని ఎర్రవరం జాతీయ రహదారిపై గల సిపిఎఫ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో భాగంగా గణపవరం నుండి పెద్ద ఎత్తున కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తరలివచ్చి ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ గణపవరంలో సిపిఎఫ్ యాజమాన్యం ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కార్మికులను తొలగించి 250 కుటుంబాలను రోడ్డున పడేసిందన్నారు. గత రెండు నెలల కాలం నుండి అధికారులు ఎన్నికలు విధుల్లో ఉంటారు కదా అని కర్మాగారం యాజమాన్యం ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంది అన్నారు. తమకు అనుకూలంగా ఉండే 20 మంది ఉద్యోగులను కర్మగారంలో ఉంచుకుని కార్మికులను బయటకు పంపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గణపవరం సిపిఎఫ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో గణపవరం కు చెందిన సిపిఎఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ప్రత్తిపాడు మినర్వాలో

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినర్వా విద్యాసంస్థల్లో ఎన్ సి సి క్యాడెట్లు తమ పాఠశాల ఆవరణలో ఇంటర్నేష నల్ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకు న్నారు. కాకినాడ 18వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండర్ కల్నల్ వివేక్ సావన్ గౌడర్ ఆదేశాల మేరకు మినర్వా ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్సిసి అధికారులు లెఫ్టినెంట్ జిజిఈ సత్య నారాయణ, థర్డ్ ఆఫీసర్ ఎన్ రవికుమార్లు క్యాడెట్లుచే యోగాసనాలు వేయించి వాటి ఉపయోగాలను వివరిం చారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ బి చౌదరి మాట్లా డుతూ ప్రస్తుతం వేగవంతమైన దైనందిక జీవితంలో ఫిట్నెస్కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని క్యాడెట్లకు సూచించారు. ఒత్తిడిని తగ్గించుకునే శక్తిసామర్థ్యాలు యోగా వల్ల లభిస్తాయి అన్నారు.అలాగే గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ వల్ల మన దేశంలో పుట్టిన యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 49 మంది ఎన్సిసి క్యాడెట్లు, 20 మంది స్కూల్ విద్యార్థినులు,కళాశాల ఎన్సిసి అధికారులు,స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ మట్టపర్తి లక్ష్మణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగా దినోత్సవం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఏలేశ్వరంలోని శిరిడి సాయిబాబా మెట్ట యందు గల వైఎస్సి గెస్ట్ హౌస్ క్రిందన యోగా గురువర్యులు జక్కా లక్ష్మీ ప్రసాద్ ఏలియాస్ ఆప్కో ప్రసాద్ చిన్న గురువు గునిశెట్టి శ్రీనివాసరావు సారధ్య ంలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా విద్యార్థులు అనగా వృద్ధులు, యువకులు పాల్గొని సూర్య నమస్కారాలు ఓంకారం గురుపూజ( గురు ప్రార్ధన ) ప్రాణాయామం అనంతరం పద్మాసనం అర్ధ మత్యాశనం వజ్రాసనం ఉష్ట వజ్రాసనం సాష్టాంగ నమస్కారం పశ్చిమ వృద్ధావృత్తశనం పూర్వత్తాశనం హలా ఆసనం చక్రాసనం భుజంగాసనం షలాబ ఆసనం ధనురాసనం పవన ముక్తాసనం సర్వాంగాసనం మత్యాసనం మకరసనం మయూర ఆసనం గోముఖ ఆసనం సుఖ ఆసనం శవాసనం వేస అనంతరం దైవా ప్రార్ధన చేసి నిష్క్రమించారు. ఈ కార్యక్రమంలో వాగు గున్న బాబు, ఆశిపు నాగేశ్వరరావు ఆంధ్రాబ్యాంక్ నాగేశ్వరావు కిలపర్తి శ్రీనివాసరావు ఊర గంగ ఎల్లంపల్లి వీర సత్యనారాయణ వీర సత్యనారాయణ మూర్తి ( ఎల్ఐసి దత్తుడు ) కాపారపు అప్పారావు ఏలియాస్ వన్ గ్రామ్ అప్పారావు, శిడగం శ్రీనివాసరావు వాగు బుల్లి ఎల్లమ్మరాజు ఎలియాస్ ఎల్ఐసి బుల్లయ్య ఊర నాగబాబు ఆదిమూలం కనక విజయ్ కేఎస్ పట్నాయక్ తదితరు పాల్గొన్నారు.

## రాజమహేంద్రి మహిళా కళాశాలలో

# ఇంటర్నేషనల్ యోగాడే యోగాసనాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ కళాశాలలో ఇంటర్నేష నల్ యోగా డే సందర్భంగా విద్యార్థినిలు యోగాసనాలు వేసి యోగాడే ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ఉరుకులు, పరుగులు జీవితంలో చాలామంది మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ఆ మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగాసనాలు ఒక ముఖ్య సాధనంగా ఉపయోగపడతాయని ప్రతి కళాశాలలో మరియు పాటశాలలో యోగాకి ఒక పీరియడ్ కేటాయించి ప్రతి విద్యార్థిని చేత యోగాసనాలు వేయించేటట్టు చేస్తే ఆ పిల్లలు వారి జీవితంలో యోగాని ఒక అలవాటుగా మరలచుకొని వారి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ట్రైనర్ గంటి కామాక్షి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు యోగా మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చేత యోగాసనాలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ మనం చేయించారు. ఈ యోగాసనాలు కానీ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యానం కానీ ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడం వల్ల తమ శరీరంపై పూర్తిగా పట్టు పెంచుకొని శ్వాసని నియంత్రించుకోగలరని తద్వారా మానసిక ఒత్తిడి దూరమై జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. యోగ టీచర్ వాలంటీర్ ఉండవల్లి ఉమామహేశ్వరి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఒక భాగం కావాలని అప్పుడు చదువు మీద కూడా ఏకాగ్రత పెరిగి చదువులో నిర్దేశించుకున్న ఉన్నత చదువుల లక్ష్యాలను సులువుగా చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి కమిటీ మెంబర్ పి.వి. ఎస్.కృష్ణారావు,ఎన్.వి. శ్రీనివాసరావు టీచర్,ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. లు ఎం.కే.ఎస్. ప్రసాద్,డి.వీర వెంకటరావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కె.సుధారాణి మరియు రాజమహేంద్రి మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాక్ ఆధ్వర్యంలో రిమాండు ఖైదీలకు

# 49 రోజుల శిక్షణా తరగతులు

### ప్లబ్బింగ్‌లో శిక్షణ పొందిన రిమాండ్ ఖైదీలకు ధ్రువపత్రాలు అందచేత:ఎస్ రాహుల్





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

కేంద్ర కారాగారంలో ఖైదీ సోదరులకు ప్లంబింగ్ కోర్స్ నందు శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా రాజమహేంద్రవరం కేంద్రకారాగా రములో ( ఏపీ ఎస్ఎల్ఎస్ఎ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (సి ఎస్ ఆర్ ఫండ్స్ పంజాబ్ నేషనల్ బ్యాంక్) ప్లంబింగ్ కోర్సును (ఎన్ ఏ సి) నేషనల్ అకాడమిక్ కన్స్ట్రక్షన్స్ వారిచే 36 రిమాండ్ ముద్దాయిలకు తేది: 03-05-2024 నుండి 20-06-2024 వరకు 49 రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగినదని కేంద్ర కారాగారము పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్లంబింగ్ శిక్షణా తరగతులను జె. ఆనంద్ కుమార్, ఇన్స్ట్రక్టర్ ప్లంబింగ్ సానిటేషన్, యన్. యన్. మహేష్, సీనియర్ డెమో ప్లంబింగ్ సానిటేషన్, వారిచే శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగినదనీ తెలిపారు. శిక్షణా తరగతుల చివరి రోజు కార్యక్రమాన్ని ఉద్దేశించి పర్యవేక్షణాధికారి శ్రీరామ రాహుల్ శిక్షణా తరగతులను జరిగిన విధానం, తద్వారా కలిగిన ప్రయోజనం గురించి ముద్దాయిలతో అడిగి తెలుసుకోవడం జరిగినది.దైనందిన జీవితంలో ప్లంబింగ్ అన్నది ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. కావున మీరు నేర్చుకున్న ప్లంబింగ్ విద్యను సక్రమంగా సద్వినియోగం చేసుకున్నట్లయితే మీరు మీ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందివగలదని, సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ యం.రాజకుమార్,బి. రత్నరాజు, జైలర్లు ఆర్.శ్రీనివాసులు,కె. దుర్గరమేష్,కె.వి. రామారావు,సి.హెచ్. రమేష్,డిప్యూటీ జైలర్లు ఇతర సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# యోగా జీవన విధానం కావాలి

### అనునిత్యం శిక్షణే ఆరోగ్యానికి ఆధారం
### ఘనంగా యోగ దినోత్సవం



**మండపేట విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రతి వ్యక్తి యోగభ్యాసన్ని జీవన విధానం గా మార్చుకుంటే ఆరోగ్యం, ప్రశాంత జీవితం లభిస్తాయని ప్రముఖ యోగబ్యాసాకులు పాతురి రాధాకృష్ణ రావు పేర్కొన్నారు. మండపేట అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల యోగా సెంటర్లో శుక్రవారం యోగ దినోత్సవం నిర్వహించారు. యోగాచార్య కురసాల సత్యనారాయణ నిర్వహణ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. యోగ ప్రశిక్షక్ అంకం భాస్కర్ రావు నేతృత్వం లో యోగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మారిన జీవన విధానం ఎన్నో అనారోగ్యాలకు కారణం అవుతుందని పేర్కొన్నారు. యోగాభ్యాసం ద్వారా మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఆయన తెలిపారు. క్రమం తప్పని యోగ ద్వారా జీవిత విధానంలో పెను మార్పులు సంభవిస్తాయని ఆయన పేర్కొన్నారు. కురసాల సత్యనారాయణ మాట్లాడుతూ తమ సెంటర్లో ప్రతిరోజు యోగా క్లాసులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక్కడ యోగ అభ్యసించిన వారందరూ పరిపూర్ణ జీవితాన్ని ఆస్వాదించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ సెంటర్ కు విచ్చేసి యోగాసనాలు నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యోగా శిక్షకులు పాల్గొన్నారు.

# సొమ్ములిచ్చుకో.. చెరువు తవ్వుకో

## పంట పొలాల్లోకి ఆక్వా వ్యర్థాలు ఆవేదన చెందుతున్న రైతులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామ పరిధిలో కొందరు అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల మధ్య అక్రమంగా చెరువులను ,ఆక్వా చెరువులు తవ్వించి రొయ్యలు పండిస్తున్నారు. ఫలితంగా భూగర్భ జలాలు కలుషితమై వ్యవసాయ భూములు సారాన్ని కోల్పోయి ఆహార పంటలు పండించే రైతులు నష్టపోతున్నారు. అక్రమంగా సాగు చేపడుతున్నా నివారించకుండా అధికారులు మిన్నకుంటుతున్నారు. చెరువుల తవ్వకానికి అనుమతి ఇచ్చే ముందు తప్పనిసరిగా నిబంధనలు పాటిస్తామని మత్స్యశాఖ అధికారులు తాజాగా స్పష్టం చేస్తున్నారు. ఆక్వా చెరువుల వలన నీటి కాలుష్యం పెరిగిపోతుందని చెరువుల సమీపంలోని పంట భూముల రైతులు ఆవేదన చెందుతున్నారు.రఘుదేపురం గ్రామ పరిధిలోని ఆక్వా చెరువుల పరిధిలోని భూములకు ఎట్టి పరిస్థితిలో ఆక్వా సాగుకు అనుమతి ఇచ్చేది లేదంటూ గతంలోనే మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పష్టం చేసిన సందర్భాలు గతంలో లేకపోలేదు. సుమారు 30 ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తూ చెరువులలో రొయ్యలను పెంచుతున్నారు. నిబంధనలకు అనుగుణంగా భూములున్న రైతులు తమ భూములను చెరువులుగా మార్పు చేసుకోవాలనుకుంటే ఆక్వా పరిధిలో పెట్టుకుంటేనే అనుమతిస్తామని అధికారులు ప్రకటించారు. కొత్తగా చెరువులు తవ్వే రైతులు తమ భూములకు సాగునీటి సరఫరా,మురుగునీటి పారుదలకు అవకాశం ఉండడమే గాక భూముల చుట్టూ కనీసం 60 శాతం చెరువులుంటేనే ఆక్వా పరిధిలోకి అధికారులు తీసుకుంటారు. రఘుదేవపురం గ్రామం నందు గ్రామ సభ నిర్వహించి చుట్టుపక్కల రైతులకు అభ్యంతరాలు లేకుంటేనే అనుమతిని అధికారులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ లేవని స్థానికులు అంటున్నారు. ఈ ఆక్వా చెరువులవల్ల సమీపం ప్రాంత రైతులు డెంగీ జ్వరాలు,చర్మ సంబంధిత వ్యాధులు రావడంతో పాటు సమీపంలోని పంట బోర్లు నీరు దుర్వాసనగా మారిపోయాయని పలువురు రైతులు ఆరోపించారు. రొయ్యల చెరువులోని కెమికల్స్ కలిగిన నీటిని పంట పొలాల్లోకి విడుదల చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరి సాగు చేసే భూములు చౌడుభారిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. అయితే ఆక్వా సాగులో భాగంగా భారీఎత్తున కెమికల్స్‌ను వినియోగిస్తున్నారు .సాగు పూర్తియిన తరువాత రొయ్యలను పట్టుకున్న అనంతరం ఆ చెరువుల్లో ఉన్న రసాయనాలతో నిండిన వ్యర్థ నీటిని మోటార్ల ద్వారా పంట పొలాల్లోకి ఎత్తిపోస్తున్నారు. అలాగే కొండ గోదావరి వచ్చినప్పుడు ఆక్వా సాగు వ్యర్థ నీరు సమీప పొలాల్లో కలిసిపోతుందని ఆ నీరు రైతుల వరి పంట సాగులో కలవడంతో ఆ భూములు చౌడు బారిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కల్గిస్తుందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కెమికల్స్‌తో కూడిన వ్యర్థపు నీరు పంట కాలువలో కలవడంతో విత్తనాలు మొలకెత్తుతాయో లేదో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్స్య శాఖ అధికారులు స్పందించిన దాఖలాలు ఉండడం లేదని పలువురు అంటున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా,గుట్టుచప్పుడు కాకుండా గత సంవత్సరం నుండి అక్రమంగా ఆక్వా చెరువు సాగు సాగుతోంది. అనుమతులు చూపించమని అడిగిన విలేకరులపై ఈ



ఆక్వా రైతు దౌర్జన్యానికి దిగుతున్నారు. ఆక్వా చెరువుల చుట్టూ కాలువబోదులు తీయకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. ఓ పార్టీ నాయకుడి అండదండలు పుష్కలంగా తనకు ఉండడంతో తనకు ఎదురు లేదంటూ విర్ర వీగిపోతున్నాడు. ఇష్టారాజ్యంగా రెవెన్యూ సిబ్బందిని,సంభందిత అధికారులను బెదిరిస్తూ ఆక్వా చెరువుల సాగు చేస్తున్నాడు. గ్రౌండ్ వాటర్ అనుమతి లేకపోయినా ఈ చెరువుల ప్రాంతం నందు రెండు బోర్లు తవ్విన సందర్భాలు ఉన్నాయి. సిండికేట్ గా ఏర్పడి ఈ చెరువుల వ్యాపారాన్ని నడిపిస్తున్నారు. వ్యవసాయ రైతుల లీజు డాక్యుమెంట్స్ లేకుండానే ఈ సాగు నడుస్తుందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సమీప ప్రాంత రైతులు ప్రశ్నించగా వారిపై తన అనుచరులతో కలిసి దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. రొయ్యల సాగుకు చెరువులు తవ్వటానికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించాలి. స్థానిక పంచాయతీ,వ్యవసాయ,రెవెన్యూ,విద్యుత్తు, మత్స్యశాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. పంట భూముల వద్ద చెరువుల తవ్వకానికి అనుమతించరు. చెరువులను తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలి. ఏది ఏమైని ఇలాంటి అక్రమ ఆక్వా చెరువులకు అధికారులు స్పందించి అడ్డుకట్ట వేయాలని సమీప ప్రాంత రైతులు కోరుతున్నారు.





### బడిఈడు చిన్నారులు

## బడిలోనే ఉండాలి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రామచంద్రపురం డీవైఈవో శ్రీపాద నరసింహఫణి పిలుపునిచ్చారు. రాయవరంలో శుక్రవారం ' నేను బడికి పోతా' ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీవైఈవో ఫణి మాట్లాడుతూ 6%-%14 సంవత్సరాల బడి ఈడు చిన్నారులందరూ బడిలోనే ఉండాలన్నారు. చిన్నారుల చదువు హక్కును హరించే హక్కు ఎవ్వరికీ లేదన్నారు. మధ్యలో బడి మానివేస్తున్న చిన్నారులను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రభుత్వం రూపొందించింద న్నారు. చదువుకుంటే కలిగే లాభాలు.. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలపై చిన్నారులతో పాటుగా, తల్లిదండ్రులకు కూడా అవగాహన కలిగి పాఠశాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం వీఎస్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు చదువు ప్రాధాన్యతను వివరిస్తూ నినాదాలు చేస్తూ రాయవరం ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహిం చారు. ర్యాలీలో ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారా యణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### యోగా ప్రతి మనిషికి

## దివ్య ఔషధం




**దూబచర్ల, విశ్వం వాయిస్ న్యూస్:**
నల్లదూబచర్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ కమిటీ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ యోగాసనాచార్యు లు దూబచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ యోగమిత్ర రాజారావు విద్యార్థిని విద్యార్థులతో యోగాసనాలు వేయించి యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మనిషికి దివ్య ఔషధం అని పిల్లలు పెద్దలు అందరూ యోగ శిక్షణతో రోగాల బారి నుండి విముక్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి1 వై. సత్యనారాయణ, ఈవో పీఆర్డి సింహాద్రి రావు, గ్రామ సర్పంచ్ తాడిగడప బాలయ్య,గ్రామ సెక్రెటరీ బి రత్నం, స్కూల్ హెచ్ ఎం,బి. సుమతి, నెక్కాంటి వెంకటేష్,చీమకుర్తి కృష్ణ ప్రసాద్, సోమిశెట్టి వెంకట్రావు, జి. హేమ కుమార్, బొందల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవా పురస్కారం పొందిన

## తాసిల్దార్ కృష్ణారావు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో ఉత్తమ సేవలను అందించిన రాయ వరం తాసిల్దార్ ఆర్ వి కృష్ణారావు కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. శుక్రవా రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఈ అవార్డును అందుకున్నారు. ఎన్నికలను సమర్ధవంతంగా, శాంతియుతంగా నిర్వర్తించినందుకు గాను ఈ అవార్డును అందజేశారు. మండలంలో నిర్వహించిన ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడంలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ సేవా పురస్కారం పొందిన తాసిల్దార్ కృష్ణారావుకు ఎంపీపీ నౌడు వెంకటరమణ, జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకట రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు అభినందనలు తెలిపారు.

### గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్

## వైద్య శిబిరం ఏర్పాటు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వన్నె చింతలపూడి గ్రామాన్ని గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా దత్తత తీసుకోవడంతో ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించాలని ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి ఆధ్వర్యంలో ఫౌండేషన్ శుక్రవారం అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ సేవా సమితి హాల్ నందు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా బసవ తారకం హాస్పిటల్ మొబైల్ వాహనం ఏర్పాటు చేసి ఆధునిక వైద్యులచే పరీక్షలు నిర్వహించారు. స్త్రీలు అనేక సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్లోబల్ ఫౌండేషన్ కన్వీనర్ నడింపల్లి రామరాజు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఎటువంటి అనారోగ్యంతో బాధపడకుండా ఉండాలని గ్లోబల్ ఫౌండేషన్ వన్నె చింతలపూడి గ్రామస్తులుకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా రాజరత్ననాగవాణీకృష్ణ,అమలాపురం లయన్స్ క్లబ్ సభ్యులు, జోన్ చైర్ పర్సన్ జంపనసుమన్ వర్మ, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు మందలించారని

## యువకుడు ఆత్మహత్య



**మండపేట విశ్వం వాయిస్ :** మద్యం కు బానిసగా మారి తరుచూ వాహనం పై నుండి ప డి పో తు న్నా డ ని తలిదండ్రులు యువకుడిని మందలించారు. వారిని భయపెట్టే వుద్దేశ్యం తో పురుగుల మందు సేవించి తన అన్నదమ్ములకు ఫోన్ చేసాడు.వారు వచ్చి ఇతన్ని ఆసుపత్రి కి చేర్చారు.కాగా పరిస్థితి విషమించడం తో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు టౌన్ ఎస్ ఐ హరికోటి శాస్త్రి తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండపేట ఆంధ్రాబ్యాంక్ ఎదుట నివసిస్తున్న పినిపే మురళీ కృష్ణ (25) డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.అన్నయ్య, తమ్ముడు వున్నారు. మద్యం తాగి మోటర్ సైకిల్ నడిపి పడిపోతున్నడని తల్లి దండ్రులు మందలించారు.దీంతో వారిని భయపెట్టే వుద్దేశ్యం తో ఈ నెల 19 న స్థానిక విజయలక్ష్మి నగర్ శివారు ప్రాంతం లో వెళ్ళి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని పురుగులు మందు సేవిస్తున్నట్లు చెప్పాడు.వారు హుటాహుటిన ఘటన స్థలం కు చేరుకొని అతన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.మెరుగైన చికిత్స కోసం కాకినాడ తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ ఐ తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జీవనయోగం.. ఆరోగ్య భాగ్యం

### ఆసనాల సాధనతో సంపూర్ణ ఆరోగ్యం.. ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి రోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యభాగ్యంతో మంచి జీవనయోగం సాధ్యమవుతుందని సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు, రామచంద్రపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీపాద నరసింహఫణిలు పిలుపునిచ్చారు. రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం వీఎస్ సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏఎంవో రాంబాబు, డీవైఈవో నరసింహఫణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి రోజు గంట సమయం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటుగా, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశాంత జీవితం కొనసాగించాలంటే యోగా అవసరమని, యోగాతో శరీరానికి సమతుల్యత లభిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన శరీరాకృతి, జీవన ప్రక్రియను మెరుగుపర్చుకోవడం, అలసట తగ్గడం వంటి సాధారణ సమస్యలు తొలగిపోతాయన్నారు. ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణలు మాట్లాడుతూ హార్ట్‌బీట్‌ను నియంత్రించడం, అధిక రక్తపోటు, గుండెపోటు, మధుమేహం,



ఒత్తిడి స్థాయిని తగ్గించడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహిక యోగాసనాలు వేశారు. పాఠశాల డ్రాయింగ్ టీచర్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో విద్యార్థుల యోగాసనాల స్కిట్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల పీడీ నల్లమిల్లి అప్పారెడ్డి, స్టాఫ్ సెక్రటరీ పడాల సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా బలుసులమ్మ తీర్థం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భక్తులు కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ బలుసులమ్మ అమ్మవారి తీర్థం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రాయవరంలో వేంచేసియున్న బలుసుల అమ్మవారి తీర్థం అంగరంగ వైభవంగా జరిగింది. శతాబ్దాల కాలంగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పూజలు అందుకుంటున్న అమ్మవారికి గురువారం సాయంత్రం బాణాసంచా కాల్పులతో , గరగ నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జాతర నిర్వహించారు. జేష్ట పౌర్ణమి శుక్రవారం జరిగిన తీర్థంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండపేట నియోజకవర్గం టిడిపి యువనేత ,ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తనయుడు అజయ్ బాబు, గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు వుండవల్లి రాంబాబు, తదితర టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గ్రామస్తులే కాకుండా పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు.



## సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం




**అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**
అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడానికి యోగా ఉపకరిస్తుందని, సర్వరోగ నివారిణి యోగా వల్ల శారీరక మానసిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఓం శాంతి నిలయం నందు బ్రహ్మకు మారిస్ వారి సౌజన్యంతో జిల్లాస్థాయి అంత ర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని అధికారులు, బాల బాలికలతో యోగాసనాలు నిర్వహిం చారు. ఈ యోగాసనాలలో జిల్లా కలెక్టర్ పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవాటుగా చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నదే యోగ దినోత్సవ లక్ష్యమన్నారు యోగ ఆసనాలు పట్ల ప్రతి ఒక్కరిలో ప్రేరణ తీసుకు రావాలన్నారు. యోగా ఏకా గ్రతను సాధించడానికి మానసిక ప్రశాం తతను చేరుకోవడానికి దోహద పడుతుందన్నారు. యోగా అనేది ఒత్తిడిని తగ్గించడంలో శారీరక బలాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషి స్తుందన్నారు. అందరూ యోగాను అభ్యసిస్తూ నిత్యజీవి తంలో జీవిత నాణ్యతను పెంపొం దించుకోవాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగా సాధన వల్ల కలిగే అనేక రకాల ప్రయోజ నాల గురించి అవగాహన కల్పించడానికి వేదికగా ఉపయోగపడుతుంద న్నారు. ఈ ఏడాది వ్యక్తిగత శ్రేయస్సు సామాజిక సామరస్యాన్ని పెంపొం దించడంలో యోగా పాత్ర అనే లక్ష్యంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించు కోవడం జరుగుతోందన్నారు. యోగా వ్యక్తిగత ఆరోగ్యా న్ని పెంపొందించడమే కాకుండా సామాజిక శ్రేయస్సుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. వ్యక్తిగత సామూహిక ఆరోగ్యం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతుంద న్నారు.యోగా వ్యక్తిగత ఎదుగుదలకు సామాజిక అభివృద్ధి సాధనంగా ఉపకరిస్తుందన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా శారీరకంగా దృఢత్వం పొందడంతో పాటు మానసిక ప్రశాంతత వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవచ్చున న్నారు. అదేవిధంగా ఆరోగ్యవం తమైన జీవనశైలిని పొందేందుకు అవకాశాలు మెరుగుపడతాయ న్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ వయసు పెరిగే కొద్దీ ఎముకలలో ఉండే కాల్సియం తగ్గు తూ ఉంటుందని దీని పర్యవ సానంగా ఎముకలు బలహీనం అవుతాయని ఈ పరిస్థితులలో ఎముకల వ్యాధి సోకే అవకాశం ఉందని ఇటువంటి వారు యోగాలో కొన్ని ఆసనాలు చేయడం వల్ల ఎముకలు శక్తివంతమై వాటి యొక్క బరువు కూడా పెరుగుతుందని యోగా నిపుణులు చెబుతున్నార న్నారు యోగా వల్ల శ్వాసక్రియలో ఇబ్బందులు తలెత్తవని, కొన్ని రకాల హార్మోన్లు విడుదలవు తాయని త ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేం దుకు అవకాశాలు మెరుగు పడతాయని, చక్కటి విశ్రాంతి పొందుతారని, వృద్ధాప్య ఛాయలు దూరమవుతాయని, నిద్రలేమి సమస్య కూడా దూరమై కొవ్వు నిల్వలు సమతుల్యంగా ఉంటాయని, శారీరక బరువు తగ్గేందుకు అద్భుతమైన ఔషధంగా యోగా పనిచేస్తుందన్నారు. మెరుగైన ఆరోగ్య శ్రేయస్సుకోసం ఏకా గ్రతతో యోగా చేయాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్కృతికి యోగా భారతదేశం యొక్క బహుమతిగా చాలా కాలంగా గుర్తించబడింద న్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒత్తిడి మేరకు తదుపరి ఐక్య రాజ్యసమితి గుర్తింపు వచ్చిం దన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శకంగా యోగా నిలిచింద



న్నారు. యోగా అనేది చికిత్స కాదని స్వీయ అభివృద్ధికి గొప్ప సాధనమన్నారు. వివిధ ఆసనాలు ప్రాణాయామం సాధన చేయడం వల్ల భయాలు ఆందోళనలు తొలగి మనసు ప్రశాంతంగా ఉంటుందని, మానసిక ప్రశాంతత ఒత్తిడి లేని వాతా వరణంలో జీవించడానికి యోగాపై స్వీయ అవగాహన ఉండాలన్నారు. తల్లిదం డ్రులు పిల్లలకు చిన్నతనం నుంచే యోగాసనాలు పై ఆసక్తిని కలగజేస్తూ ప్రతి రోజూ క్రమం తప్పకుండా యోగా సనాలు వేయడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా జీవిస్తారని, యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం లభిస్తుందని సూచించారు, ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవ సాయ శాఖ సంయుక్త సంచాలకులు ఏ బోసు బాబు, జిల్లా పంచాయి తీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే చంటిబాబు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి సురేష్ కుమార్, వికాస జిల్లా మేనే జర్ గోళ్ళ రమేష్, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

### కోరుకొండలో ఘనంగా
# ప్రపంచ యోగ దినోత్సవం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలో పదోవ ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కోరుకొండ హరేరామ్‌నగర్‌లో ఓలేటి వెంకన్నబాబు ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని పిల్లల నుంచి వృద్ధులు వరకు అనేక ఆసనాలు వేసి ఔరా అనిపించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు ఏపీఆర్ చౌదరి మోది సత్తిబాబు వైఎస్ఆర్సిపి తెదేపాల నుండి కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా వెంకన్నబాబు తదితరులు మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడి తద్వారా ఒత్తిడి తగ్గుతుందని, ప్రతి పని యందు ఏకాగ్రత పెరుగుతుందని చక్కటి శరీరధారుడితో పాటు అనేక రుగ్మతలు తొలగుతాయన్నారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశాన్ని నీ విషయాలలో ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్నాయన్నారు. కోరుకొండలో ప్రతిరోజు అనేకమంది యోగాసనాలు చేస్తున్నారని వీరికి సరైన వసతి లేక అనేక ఇబ్బందులు పడుతున్నామ ని వాపోయారు. కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్ స్పందిస్తూ ప్రశాంతతగా ఉండే దేవుని కోనేరు వద్ద రెండు సెంట్లు స్థలం ఇవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఏపీఆర్ చౌదరి, మోడీ సత్తిబాబు మాట్లాడుతూ స్థలం ఇస్తే ఎంపీ దగ్గుబాటి పనుందేశ్వరితో మాట్లాడి భవన నిర్మాణా నికి తగిన నిధులు ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వాకర్స్ యోగ అండ్ లాఫింగ్ క్లబ్
# ఆధ్వర్యాన యోగాడే





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యోగా గురువు, అడ్వకేట్ సూరపురెడ్డి తాతారావు సారధ్యంలో వాకర్స్ యోగ అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ రౌండ్ పార్క్ లో శుక్రవారం ఉదయం 6 గంటలకు పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు ,సూర్య నమస్కారాలు, బస్త్రిక ప్రణాయామా, సూక్ష్మ వ్యాయామాలు, మెడ, కళ్ళతో, చేసే వ్యాయామాలు, ఉత్తాన ఆసనం, నౌకాసనం, సర్వాంగాసనం, మర్కటాసనాలు, భుజంగాసనాలు, కపాలభాతి ప్రాణాయామ, అనులోమ విలోమ ప్రాణాయామం, భ్రమరినాదం మెడిటేషన్, అందరితో చేయించారు. యోగా సభ్యులు గీసాల బాబ్జి, రొక్కం గోపి, బొల్లా సత్తిబాబు, కె. రామానాయుడు, తల్లారి పాపారావు, కుమార స్వామి, కె.శ్రీనివాస్, జి ఎస్ ఎన్, బి సంతోష్, సుబ్బారెడ్డి, బిజెపి రెడ్డి, ఆదిరెడ్డి రామకృష్ణ, జి ధనరాజు, ట్రాన్స్పోర్ట్ ప్రసాదు, ఎం రాజారావు, రెడ్డి రాజు గారు, పొట్లూరి రామబ్రహ్మం, రామకృష్ణ, అనుసూరి శ్రీనివాసు, యోగ క్లబ్ ప్రెసిడెంట్ సనపతి సత్తిబాబు, క్లబ్బు సెక్రెటరీ గంగాభవాని, ఫౌండర్ పి గోపాల్ రావు, ఏ. పద్మ, ఏ ఈశ్వరి. కె ఉషారాణి, ఎన్ కళ్యాణి, బి. రక్షిత, కె ఈశ్వర్ భాయ్, పి. బేబీ, శీలం రామకృష్ణ, యోగా మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూరపురెడ్డి తాతారావు మాట్లాడుతూ, యోగ అంటే కలయిక అని, ఆత్మను పరమాత్మను కలపటమే యోగ అని పేర్కొన్నారు. యోగా చేయటం ద్వారా మీరు ఫిట్ గా ఉండటమే కాకుండా అనేక వ్యాధులకు దూరంగా ఉంటారన్నారు. తాతారావును, ఏ.టి. బాబాజీలను యోగ సభ్యులు ఘనంగా సత్కరించారు. సభ్యులందరికీ, యోగా టీ షర్ట్ లు, అల్పాహారం అందించారు.

### శారీరక మానసిక ఆరోగ్యానికి
# యోగ ఉపయోగం ఉంటుంది

**యోగ ప్రక్రియ ప్రపంచ ఆదరణ పొందింది**

**యోగ సాధన ద్వారా అనేక వ్యాధుల నుండి బయటపడవచ్చు**

**బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**



**అనకాపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక అనకాపల్లి పట్టణం తుమ్మపాల గ్రామంలో గల శ్రీ కృష్ణ యోగా కేంద్రంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించ బడింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకులు బుదిరెడ్డి నరసింగరావు శారీరక మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడే ఆసనాలను ఆయన ప్రదర్శించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ఆసనాలను వేయించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల శివశంకర్ మాట్లాడుతూ యోగా మన సనాతన ధర్మాలలో అతి ప్రాముఖ్యమైనది అనేక రోగాలను యోగ ద్వారా తగ్గించవచ్చని నేడు యోగ ప్రక్రియ ప్రపంచ ఆదరణ పొందిందని కావున ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం ద్వారా అనేక వ్యాధుల నుండి బయటపడవచ్చని దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా నిరంతరం యోగా ప్రాణాయామం చేయడం ద్వారా జాగ్రత్త పడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఆయన సంస్థ ప్రతినిధులతో కలిసి గత పది సంవత్సరాలుగా యోగాలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నటువంటి నరసింగరావు మరియు నాగమణి దంపతులకు సమస్త ప్రతినిధులతో కలిసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ఆనందదాయకమని ఇలాంటి వ్యక్తులు ఈ గ్రామంలో ఉండటం ఈ గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆ దంపతుల సేవలను కొనియాడారు. అనంతరం సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బి . వి.వి.ప్రసాద్,పి.వి కిరణ్మయి, సి.హెచ్ ప్రదీప్ కుమార్, వి రాజు,మరియు స్థానిక ప్రజలు సామాజికవేత్తలు యోగ అభ్యాసకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జే.ఏ.సీ కమిటీలో సభ్యునిగా సత్తిరాజు ఆదిత్య కిరణ్



**కొత్తపేట జూన్ 21. విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేటలో వినియోగదారులు మరియు ప్రజల సమస్యల పట్ల అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న ఆదిత్య కిరణ్ ను ఎంపికరెండు తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జే.ఏ.సీ సభ్యులుగా ఆదిత్య కిరణ్ మూడు రోజులు పాటు ఢిల్లీలో జరిగిన జాతీయ వినియోగదారుల సమావేశాల్లో రెండు తెలుగు రాష్ట్రాల వినియోగదారుల జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీలో సభ్యునిగా కొత్తపేట గ్రామానికి చెందిన సత్తిరాజు ఆదిత్య కిరణ్ ఎంపిక చేయడం జరిగింది. కొత్తపేటలో వినియోగదారులు మరియు ప్రజల సమస్యల పట్ల అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న ఆదిత్య కిరణ్ ను ఎంపిక చేయడం పట్ల కంఠంశెట్టి శ్రీనివాస్ ధరనాల రామకృష్ణ ముత్యాల బాబ్జి గుబ్బల మూర్తి పలువురు ప్రజా సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### జె .అన్నవరంలో
# గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం



**ఏలేశ్వరం, జూన్ 21, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలోని జె . అన్నవరం గ్రామంలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఆర్.వి. ఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైస్కూల్ హెచ్.ఎం రాంబాబు విచ్చేశారు. అనంతరం ,నే బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులు అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా ఆయనష కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి ,ఉపాధ్యాయులు, అంగన్వాడి వర్కర్స్. కాకరాపల్లి సునీత, సుజాత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### శాసన సభలో నాల్గవసారి ఎమ్మెల్యేగా
# వేగుళ్ల ప్రమాణ స్వీకారం



**మండపేట విశ్వం వాయిస్ :** మండపేట నియోజక వర్గ ఎమ్మెల్యే గా వరసగా నాల్గవసారి ఎమ్మెల్యే గా ఎన్నికైన వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం శాసన సభ్యుని గా ప్రమాణ స్వీకారం చేశారు. మండపేట నియోజక వర్గం ఏర్పడిన అనంతరం తొలి సారి ఆయన 2009 లో ఎమ్మెల్యే గా హైదరా బాద్ లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ లో తొలి సారి ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన అనంతరం 2014 లో జరిగిన ఎన్నికల్లో రెండవ సారి ఆయన గెలిచి శాసన సభ లో ప్రమాణం చేశారు. 2019 లో సైతం హ్యాట్రిక్ విజయం సాధించారు. ఇక 2024 లో అత్యధిక మెజార్టీ 44,434 ఓట్లు మెజార్టీ సాధించారు. ఇప్పుడు నాల్గవసారి వరసగా శాసన సభలో ప్రమాణం చేసిన అరుదైన రికార్డు నెలకొల్పారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండపేటలో కూటమి నాయకులు,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

### ప్రజా సమస్యలపై గళ మెత్తిన
# రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ



**ములుగు, విశ్వం వాయిస్ న్యూస్:** ములుగు జిల్లా,గోవిందరాజుపేట మండలం లో పోడు భూములు పై ఫారెస్ట్ అధికారుల జులుం పైన,రైతు హక్కుల పైన రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) తెలంగాణా రాష్ట్ర శాఖ అధ్యక్షులు పెండెల దేవరాజు ,ఇతర అర్పిసి జిల్లా కమిటీల సారథ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా అధికారికి వినతి పత్రం సమర్పించారు.

### నగర బిజేపి ఒకటో మండలంలో
# యోగా దినోత్సవం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఒకటో మండల అధ్యక్షులు బండి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక రెండో వార్డ్ లో గల జక్కంపూడి రామ్మోహన్ రావు కళ్యాణ్ మండపంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, ముఖ్య అతిథులు దొడ్డా పద్మనాభం, నక్కెళ్ళ బాబురావు,ఆకేటి ఆది విష్ణుమూర్తి, పితాని కుటుంబరావు, వీర శ్రీకృష్ణ భగవాన్, తెలుగుదేశం నుండి మిస్కా జోగి నాయుడు, వాసంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు . నిడదవోలు నుంచి వచ్చిన యోగ గురువు వి శ్రీనివాసరావు గురువు బాధ్యతలు నిర్వహించారు. స్పిరిచువల్ పిరమిడ్ సొసైటీ నుండి శైలజ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు స్థానికులు హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

### స్వర్ణలత చారిటబుల్ ట్రస్ట్
# సేవలు మరువలేని



**రావులపాలెం/ అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ముంగండ లోని స్వర్ణలత చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జె. రాంప్రసాద్ సోదరి మందపాటి స్వర్ణలత వెంకటేశ్వరరావుల జ్ఞాపకార్థం శుక్రవారం కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం లోని అంధుల హాస్టల్లో అన్నదానం వస్త్రాలు పంపిణీ మరియు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్ణలత చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేని అన్నారు.

### ఉత్తరకంచిలో మన ఊరు మనబడి మన అంగన్వాడీ
# పిలుస్తోంది కార్యక్రమం



**ఏలేశ్వ రం, ప్రత్తిపాడు, జూన్ 21, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో ఎంపీపీఎస్ నెంబర్ వన్ మెయిన్ స్కూల్ వద్ద మన ఊరు మనబడి మరియు మన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం ప్రత్తిపాడు ప్రాజెక్టు అధికారిని ఆర్విఎస్ లక్ష్మీ మరియు ధర్మవరం సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి శ్రీ చక్రవేణి స్కూల్ టీచర్స్ దమయంతి మోహన్ ఆధ్వర్యంలో 5 ప్లస్ పిల్లలు కో ప్రభుత్వం బడిలో జాయినింగ్ చేయడానికి మరియు త్రీ ప్లస్ పిల్లలు ఆటపాట కథలు విద్యా ద్వారా అంగన్వాడీ జాయినింగ్ పిల్లలు అభివృద్ధికి తెలుగు ఇంగ్లీష్ బోధన మానసిక మేధాశక్తికి పెంపొందించే స్వేచ్ఛ ఆట పాటల తలంపించేలా అమ్మను మైమరిచేలా అంగన్వాడీ కేంద్రం ప్రతిరోజు ఉచిత విద్యా భోజనం స్నాక్స్ మరియు ఎగ్స్ నర్సరీ యూకేజి ఎల్కేజీ వరకు పిల్లలకు చక్కని విద్యార్థులు అందిస్తారని అవగాహన చేసి ర్యాలీ నిర్వహించి తల్లులుకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీమతి సిహెచ్ చక్రవేణి ఏ డబ్ల్యూ డబ్ల్యూ పి రత్నం అంగన్వాడి టీచర్స్ పద్మ రత్నం మేరీ స్కూల్ టీచర్స్ దమయంతి మోహన్ తల్లులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శ్రీమతి పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ
# ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం లోని శ్రీమతి పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండలం విద్యాశాఖధికారి స్వామి నాయక్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. పీడీ లు సింహాద్రి, శంకర్ రావు లు యోగ ఆసనాలు వేసి చూపించారు. పూర్వ విద్యార్థి రాధ విద్యార్థులు కు వివిధ ఆసనాలు వేసి చూపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సూర్యకుమారి, సరళ, విశాలాక్షి, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# సురుచినీ సందర్శించిన ఖైరతాబాద్ ఉత్సవ చైర్మన్



**మండపేట విశ్వం వాయిస్: :** ఖైరతాబాద్ శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్ కుమార్ శుక్రవారం తాపేశ్వరం సురుచి ఫుడ్స్ ను సందర్శించారు. సురుచి అధినేత పోలిశెట్టి మల్లిబాబును గౌరవపూర్వకంగా కలుసుకున్నారు. ద్రాక్షారామ దేవస్థానంకు మిత్రులతో కలిసి విచ్చేసిన రాజ్ కుమార్ గణేశ్ ఉత్సవ కమిటీతో చిరకాల ఆత్మీయ సంబంధం వున్న సురుచి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు మల్లిబాబు బాహుబలి కాజాను ఇచ్చి గౌరవించి, మిఠాయిలను బహూకరించారు. ఖైరతాబాద్ గణేశుడికి ఏటేటా టన్నుల బరువు గల మహాలడ్డూలను నివేదించి సురుచి ప్రఖ్యాతి గాంచింది. కాగా లడ్డూ పంపిణీలో శాంతిభద్రతల సమస్య తలెత్తడంతో మహాలడ్డూల నివేదన ఆపివేశారు. ఇప్పటికీ ఖైరతాబాద్ గణేశుడికి 50 కిలోల లడ్డూలు సురుచి నుండి ప్రతి సంవత్సరం పంపుతున్నారు.

# గైట్లో ఘనంగా యోగా దినోత్సవం




**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం కళాశాలల ప్రాంగణంలోని కళాశాలలోశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గైట్ అటానమస్ కళాశాల లో ఎన్ సి సి , ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్ర్యమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎం ఎం ఎస్.శర్మ హాజరై మాట్లాడుతూ నిత్యం ప్రతి ఒక్కరూ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని దీని నుంచి ఉపశమనం పొందేందకు యోగ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. కావున నిత్యం యోగాకు కొంత సమయం కేటాయించాలని సూచించారు. యోగా గురువు రమణ విద్యార్థులు ,బోధన సిబ్బంది చే వివిధ యోగాసనాలను వేయించారు. యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో గైట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లీలావతి,విభాగ అధిపతి డాక్టర్ ఎస్ .గౌరీ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సి ఎం . హెన్రీ,ఎల్సిసి ఏఎన్ఓ ఏ .తేజేశ్వర రాజు. ఎన్ ఎస్ ఎస్ పిఓ బి .శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పాలిటెక్నిక్ చదివిన వారికి
# ఉద్యోగ అవకాశాలు మెండు




**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాలిటెక్నిక్ విద్యను పూర్తి చేసిన వారికి దేశ విదేశాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని బొమ్మూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వి నాగేశ్వరరావు అన్నారు. గైట్ పాలిటెక్నిక్ కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. గైట్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కె. శశికిరణ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని, ఆ లక్ష్య సాధన కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులంతా మంచి ఉద్యోగాలను సాధించి గొప్ప పోరుడిగా మాతృదేశానికి పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని కోరారు. సభాధ్యక్షులు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శశికిరణ్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి మొబైల్ ఫోను ఇంటర్నెట్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అయితే విజ్ఞాన సమపార్జునకు ప్రతిరోజు ఇంటర్నెట్లో కొంత సమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జి.జి.యు) ఉప కులపతి డాక్టర్ యు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంతో పోల్చి చూస్తే నేటి విద్యార్థులు లో స్వతహాగా ఎన్నో సామర్థ్యాలు ఉన్నాయని అన్నారు. చిన్న వయస్సు పిల్లలు కూడా మొబైల్ ఫోనులను వినియోగించడం క ని పించుతోందని చెప్పారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థుల విశ్వాస స్థాయి లు చూస్తుంటే వారు విదేశాలలో ఉద్యోగాలు పొందడం ఖాయమని నమ్మకం కలుగుతుందన్నారు. విద్యార్థులంతా చక్కగా చదివి జీవితంలో గొప్పగా స్థిరపడాలని ఆకాంక్షించారు. సమావేశంలో గైట్ అటా నమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎం. ఎం. శర్మ, గైట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జి రామానుజమ్, వైస్ ప్రిన్సిపాల్ రామారావు వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగేశ్వరరావు, జి జి యు ఉపకులపతి చంద్రశేఖర్ ను గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శశికిరణ్ వర్మఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఫోటో రైటప్ లు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నబొమ్మూరు లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావును సన్మానిస్తున్న గైట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శశి కిరణ్ వర్మ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జి జి యు) ఉప కులపతి చంద్రశేఖర్ సమావేశంలో ముఖ్య అతిథి నాగేశ్వరరావు ప్రసంగించారు.



## క్లీవేజ్ షోతో రాయ్ బ్యూటీ


ఈ మధ్య కాలంలో శృంగార ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ అమ్మడు నెట్టింట తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తుంది. రెండు దశాబ్దాల క్రితం టాలీవుడ్ లో కాంచనమాల కేబుల్ టీవీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ రాయ్ లక్ష్మి. ఈ అమ్మడు కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా సౌత్ లో అన్ని భాషల్లో మరియు బాలీవుడ్ లో సినిమాలు చేయడం ద్వారా పాన్ ఇండియా అందాల బ్యూటీ అనే పేరును సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఈ మధ్య కాలంలో శృంగార ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ అమ్మడు నెట్టింట తన అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తుంది. బికినీ అందాలతో పాటు స్కిన్ షో అందాల ఫోటోలను షేర్ చేయడం జరిగింది. ఇప్పుడు మరోసారి అందాల ఫోటోలను రాయ్ లక్ష్మి షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు అవుతున్నా కూడా ఈ అమ్మడి అందం పాతిక ఏళ్ల పరువాల పడుచు అమ్మాయి అన్నట్లుగా ఉన్నాయంటూ ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజా ఫోటో షూట్ లో ముద్దుగుమ్మ రాయ్ లక్ష్మి మరోసారి తన అందాల విందు చేసింది. ఈసారి క్లీవేజ్ షో తో అదరగొట్టింది. సైడ్ యాంగిల్ పిక్స్ తో కవ్వించిన రాయ్ లక్ష్మి మరోసారి నెట్టింట వైరల్ అయ్యే విధంగా ఈ ఫోటోలు ఉన్నాయంటూ నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో పదేళ్ల వరకు కూడా రాయ్ లక్ష్మి ఇలా నటిగా బిజీగా ఉండటం ఖాయం. ఈ మధ్య కాలంలో సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లో కూడా ఈ అమ్మడు నటిస్తున్నట్లు సమాచారం అందుతోంది ఇక బుల్లి తెరపై కూడా అప్పుడప్పుడు కనిపించడం ద్వారా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తూ ఉంటుంది.

## పవన్ ఉస్తాద్ పరిస్థితి ఏంటి..?

పవన్ కళ్యాణ్ ఇప్పుడు కేవలం ఒక స్టార్ హీరో మాత్రమే కాదు ఒక సక్సెస్ ఫుల్ పొలిటీషియన్. ఇదివరకులా పవన్ సినిమాలకు టైం కేటాయించే పరిస్థితి లేదు. ఏపీ ఎలక్షన్స్ కు ముందు పవన్ కళ్యాణ్ 3 సినిమాలు కమిటై ఉన్నాడు. అందులో హరి హర వీరమల్లు సినిమా అయితే దాదాపు నాలుగేళ్లుగా సెట్స్ మీద ఉంది. సినిమా చేస్తున్న క్రిష్ ఇక నా వల్ల కాదని దాన్ని వదిలేసి మరో సినిమా చేస్తున్నాడు. మరోపక్క పవన్ కళ్యాణ్ సుజిత్ కాంబోలో ఓజీ కూడా వస్తుంది. ఆ సినిమా సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఆ సినిమా కూడా త్వరగా పూర్తి చేసి రిలీజ్ చేయాల్సి ఉంది. వీటితో పాటుగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కళ్యాణ్ హీరోగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కూడా వస్తుంది. తమిళ సూపర్ హిట్ సినిమా తెరి రీమేక్ గా వస్తున్న ఈ ఉస్తాద్ సినిమా పవన్ పోర్షన్ కొంత షూట్ చేశారు. ఐతే పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయిలో ఫ్రీ అయినప్పుడు ఈ సినిమా చేస్తానని చెప్పి హరీష్ శంకర్ రవితేజతో మరో సినిమా షూటింగ్ మొదలు పెట్టాడు. ఇప్పుడు పవన్ వచ్చి ఉస్తాద్ చేస్తానన్నా సరే హరీష్ శంకర్ ముందు రవితేజ సినిమా పూర్తి చేయాల్సి ఉంది కాబట్టి అతనికి వీలు లేదని చెప్పాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ తను కమిటైన ఈ 3 సినిమాలను త్వరగా పూర్తి చేసి ఇక పూర్తి స్థాయి ప్రజా పాలనలో బిజీ అవ్వా లని చూస్తున్నాడు. సినిమాలను పూర్తిగా వదిలేసే పరిస్థితి కనబడట్లేదు కానీ జస్ట్ ఇలా వచ్చి అలా వెళ్తాడని మాత్రం అర్థమవుతుంది. పవన్ కళ్యాణ్ ఓజీ, హరి హర వీరమల్లు



సినిమాలు ఈ ఇయర్ ఎండింగ్ కల్లా పూర్తి చేసే ప్లానింగ్ లో ఉన్నాడు. ఇటు పవన్ పూర్తి చేస్తానన్న టైం లో హరీష్ శంకర్ బిజీ కాబట్టి మళ్లీ ఆయన ఫ్రీ టైం వరకు హరీష్ శంకర్ వెయిట్ చేయాల్సి ఉంటుంది. పవన్ ఓజీ ఈ ఇయర్ ఎండింగ్ కి, వీరమల్లుని సంక్రాంతికి లేదా సమ్మర్ రేసులో దించాలని చూస్తుండగా ఉస్తాద్ భగత్ సింగ్ నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ దాకా వెళ్లేలా ఉందని తెలుస్తుంది. ఐతే పవర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం గబ్బర్ సింగ్ కాంబో కాబట్టి ఉస్తాద్ ఎప్పుడొచ్చినా రికార్డులు తిరగరాస్తుందని అంటున్నారు.



## తీన్‌మాన్ బ్యూటీ కవ్వించే షో

15 ఏళ్ల క్రితం బోణీ సినిమాతో టాలీవుడ్ లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి కర్బంద. ఇటీవలే ఈ అమ్మడు తన సినీ కెరీర్ 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ ని షేర్ చేసింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఉండటంతో ఆ పోస్ట్ కాస్త వైరల్ అయ్యింది. తన జీవితంలో ఎక్కువ శాతం నటిగానే కొనసాగడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. బిజీ బిజీగా సినిమాలు చేయకున్నా కూడా తెలుగు, హిందీ ఇతర భాషల్లో క్రమం తప్పకుండా సినిమాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచడం చాలా సంతృప్తిని కలిగించిందని కూడా పేర్కొంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. 35 ఏళ్ల వయసులో ఈ అమ్మడు ఇంకా కూడా 20 ఏళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే ఉందంటూ నిరూపించే విధంగా ఈ ఫోటోలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. విభిన్నమైన ఈ ఔట్ ఫిట్ లో పై బటన్ పెట్టి షర్ట్ మొత్తం కింది బటన్స్ వదిలేయడం ద్వారా భలే క్రేజీగా ఉందంటూ నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. ఇలాంటి డిఫరెంట్ స్టైల్ ఔట్ ఫిట్ ను ధరించేందుకు, దాంతో మెప్పించేందుకు ఘట్స్ కావాలని, ఆ ఘట్స్ ఈ అమ్మడికే ఉన్నాయంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు లో రామ్ చరణ్ కి అక్క పాత్ర లో బ్రూస్ లీ సినిమాలో నటించింది. ఆ తర్వాత నుంచి పెద్దగా కనిపించలేదు. అయితే ఈమె వెబ్ సిరీస్ లతో పాటు ఉత్తరాదిన చిన్న సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంటూనే ఉంది. మళ్లీ సౌత్ లో ఈ అమ్మడు ఎప్పటికి అడుగు పెట్టేనో చూడాలి.

సినీ వాయిస్ CINEMA

### ఎన్టీఆర్ డ్రాగన్

## అసలు నీల్ ప్లానేంటి..?



పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సినిమాలలో హీరో చాలా పవర్ఫుల్ గా ఉంటాడు, అలాగే కథకు తగ్గట్టుగా నెగిటివ్ షేడ్స్ కూడా యాడ్ చేస్తుంటాడు. అతని మొదటి చిత్రం ఉగ్రంలో హీరో పాత్రకి కాస్తా పాజిటివ్ టచ్ ఉంటుంది. అయితే మాఫియా బ్యాక్ డ్రాప్ లో డాన్ గా ఎదిగే వాడిగానే ఆ పాత్రని డిజైన్ చేశారు. కేజీఎఫ్ లో రాకీభాయ్ క్యారెక్టర్ అయితే ఏ రేంజ్ లో క్లిక్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒకవైపు నెగిటివ్ షేడ్స్ హైలెట్ చేస్తూనే మరోవైపు మంచి పర్సన్ గానే చూపించారు. సినిమాలో కూడా ఇతర పాత్రలతో రాకీభాయ్ క్యారెక్టర్ ని విలన్ అంటూ పిలిపించి కొత్తగా రిప్రజెంట్ చేశారు. ప్రశాంత్ నీల్ కథలలో ఎక్కువగా విలన్ క్యారెక్టర్స్ ఉంటాయి. అయితే వారిలో ఓ మంచి విలన్ గా హీరో పాత్ర ఉంటుంది. ప్రభాస్ తో చేసిన సలార్ మూవీలో దేవా క్యారెక్టర్ ని కూడా రౌడీ తరహాలోనే ప్రశాంత్ రిప్రజెంట్ చేశాడు. అయితే న్యాయం వైపు నిలబడే రౌడీగా అతని క్యారెక్టర్ ఉంటుంది. ఖాన్సార్ అనే సిటీ బందిపోటు దొంగలు నిర్మించుకున్న నగరంగా చూపించారు. అంటే ప్రశాంత్ నీల్ సినిమాల కథలు మారిన హీరోల క్యారెక్టరైజేషన్స్ మాత్రం ప్రతినాయక ఛాయలతోనే ఉంటాయి. అయితే ఆ పాత్రకి ఆడియన్స్ కనెక్ట్ అయ్యే ఎమోషన్స్ ని సినిమాలో చూపించడం ప్రశాంత్ స్టైల్. ఈ కారణంగానే అవుట్ ఆఫ్ ది బాక్స్ లో రియాలిటీకి దూరంగా ఓ కొత్త ప్రపంచంలో ప్రశాంత్ నీల్ కథలు నడిచిన ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. ఈ సారి జూనియర్ ఎన్టీఆర్ తో చేయబోయే డ్రాగన్ మూవీ కోసం ప్రశాంత్ నీల్ ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తారక్ పాత్ర ఇప్పటి వరకు ఆయన సినిమాలలో చూసిన వాటికంటే క్రూరంగా ఉంటుందంట. పూర్తిస్థాయిలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో తారక్ ఈ చిత్రంలో కనిపించబోతున్నాడనే టాక్ తెరపైకి వచ్చింది. అయితే తారక్ విలన్ గా నటిస్తే డ్రాగన్ లో వేరొకరిని హీరోగా చూపించబోతున్నాడా అనే ప్రశ్న వినిపిస్తోంది. లేదంటే విలన్ ను విలన్ గానే కొట్టాలి అనే ఫార్మాట్ లో స్టోరీ డిజైన్ చేసుకున్నాడా? అనే సందేహం కలుగుతోంది. డ్రాగన్ లో ఎన్టీఆర్ పాత్రపై పూర్తిస్థాయిలో క్లారిటీ రావాలంటే ప్రశాంత్ నీల్ స్పందించే వరకు వెయిట్ చేయాల్సిందే.

## కమిన్స్ హ్యాట్రిక్

### బంగ్లాదేశ్‌పై 28పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



టి-20 ప్రపంచ కప్ సూపర్-8లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. నార్త్‌సౌండ్‌లోని సర్ వివిఎన్ రిచర్డ్స్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి సూపర్-8 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను 140 పరుగులకే కట్టడి చేసింది. ప్యాట్ కమిన్స్ హ్యాట్రిక్ వికెట్లకు తోడు లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా రెండు వికెట్లు పడగొట్టాడు. బంగ్లా బ్యాటర్లలో నజ్ముల్ హుసేన్ శాంటో 41, తౌహిద్ హృదయ్ 40 పరుగులు చేశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. వర్షం వల్ల ఆట నిలిచిపోయే సమయానికి 11.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 100పరుగులు చేసింది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభం కాలేదు. దీంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిపై ఆస్ట్రేలియా 72 పరుగులు చేస్తే సరిపోతుంది. దీంతో ఆస్ట్రేలియా 28 పరుగుల తేడాతో విజయం సాధించినట్లు అంపైర్లు ప్రకటించారు. ఓపెనర్ డేవిడ్ వార్నర్(53నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసాడు. ట్రావిస్ హెడ్ 31 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాట్ కమిన్స్‌కు లభించింది.

టి20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ చేసిన బౌలర్లు..

బ్రెట్ లీ(ఆస్ట్రేలియా) బంగ్లాదేశ్‌పై, కేప్‌టౌన్2007, కర్టిస్ ఛాఫర్(ఐర్లాండ్) నెదర్లాండ్స్‌పై, అబుదాబి2021, హసరంగ(శ్రీలంక) దక్షిణాఫ్రికాపై, షార్జా 2021, కగిసో రబడా(దక్షిణాఫ్రికా) ఇంగ్లండ్‌పై, షార్జా 2021, కార్తీక్ మయప్పన్(యుఎఇ) శ్రీలంకపై, గీలాంగ్2022, జోషూ లిటిల్(ఐర్లాండ్) న్యూజిలాండ్‌పై, అడిలైడ్2022, పాట్ కమిన్స్(ఆస్ట్రేలియా) బంగ్లాదేశ్‌పై, ఆంటిగ్వా2024

స్కోర్‌బోర్డు..

తంజిద్ హసన్ (బి)స్టార్క్ 0, లింటన్ దాస్ (బి)జంపా 16, శాంటో (ఎల్‌బి)జంపా 41, రిషాద్ (సి)జంపా (బి)మ్యాక్స్‌వెల్ 2, తైహిద్ హృదయ్ (సి)హేజిల్‌వుడ్ (బి)కమిన్స్ 40, షకీబ్ (సి అండ్ బి)స్టొయినిస్ 8, మహ్మదుల్లా (బి)కమిన్స్ 2, షాహిది హసన్ (సి)జంపా (బి)కమిన్స్ 0, తస్కిన్ అహ్మద్ (నాటౌట్) 13, తంజిమ్ హసన్ (నాటౌట్) 4, అదనం 14. (20ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 140పరుగులు.

వికెట్ల పతనం: 1/0, 2/58, 3/67, 4/94, 5/103, 6/122, 7/122, 8/133

బౌలింగ్: స్టార్క్ 4-0-21-1, హేజిల్‌వుడ్ 4-1-25-0, కమిన్స్ 4-0-29-3, జంపా 4-0-24-2, స్టొయినిస్ 2-0-24-1, మ్యాక్స్‌వెల్ 2-0-14-1.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (నాటౌట్) 53, హెడ్ (బి)రిషాద్ హొసైన్ 31, మార్ష్ (ఎల్‌బి)రిషాద్ హొసైన్ 1, గ్లెన్ మ్యాక్స్‌వెల్ (నాటౌట్) 14.

వికెట్ల పతనం: 1/65, 2/69

క్రీడా వాయిస్

## గెలిస్తే సెమిస్ బెర్త్

### నేడు బంగ్లాదేశ్‌తో టీమిండియా కీలకపోరు



టి20 ప్రపంచకప్‌లో భారతజట్టు సెమీస్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ఈ టోర్నీలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న టీమిండియా.. బంగ్లాదేశ్‌తో శనివారం జరిగే సూపర్8 మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ బెర్త్ ఖాయం కానుంది. సూపర్8లో భాగంగా తొలి లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై 47పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన టీమిండియా.. అదే ఉత్సాహంతో ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే మూడో లీగ్(ఆస్ట్రేలియా)తో సంబంధం లేకుండా సెమీస్ బెర్త్ ఖాయం చేసుకోనుంది. బార్బడోస్ వేదికగా జరిగిన తొలి సూపర్8 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌తో రాణించారు. అనంతరం బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ చెలరేగడంతో ఆఫ్ఘనిస్తాన్‌ను 134 పరుగులకే పరిమితం చేసింది. ఇక బంగ్లాదేశ్ విషయానికొస్తే.. ఆ జట్టు తొలి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు సెమీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు తప్పనిసరి. దీంతో ఇరుజట్ల మధ్య జరిగే ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయం.

## శ్రేయాస్ సింగ్‌కు ఊరట

### ఒలింపిక్స్‌లో పాల్గనేందుకు గ్రీన్ సిగ్నల్



భారత స్టార్ షూటర్ శ్రేయాస్ సింగ్‌కు ఊరట లభించింది. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఆర్‌ఎఐ) తొలుత ప్రకటించిన జట్టులో శ్రేయాస్ సింగ్‌కు చోటు దక్కలేదు. కానీ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్(ఐఎస్‌ఎస్‌ఎఫ్)లో మహిళల పిస్టోల్ స్థానంలో మహిళల ట్రాప్ విభాగం నుంచి ఒకరిని ఎంపిక చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో శ్రేయాస్‌కు గ్రీన్ సిగల్ లభించింది. ఆ బెర్త్‌కు శ్రేయాస్ సింగ్‌ను ఎంపిక చేస్తున్నట్లు ఎన్‌ఆర్‌ఎఐ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మను భాకర్ మహిళల ఎయిర్ పిస్టల్, స్పోర్ట్స్ పిస్టల్ రెండింటిలోనూ అగ్రస్థానంలో నిలిచి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. దీంతో ఎయిర్ పిస్టల్ కోటాలో భారత్‌కు ఒక బెర్త్ మిగలగడంతో ఐఎస్‌ఎస్‌ఎఫ్ ఈ మార్పుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో శ్రేయాస్ జాక్‌పాట్ కొట్టినట్లయ్యింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com